ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 30-07- 2026 సంపుటి: 17, సంచిక: 117, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## దశలవారీగా ప్రతీ కుటుంబానికి మంజూరు : మంత్రి పొంగులేటి



### రూ.21వేల కోట్లతో రైతన్నపై రుణభారం తగ్గించాం

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- ఖమ్మం రూరల్ మండలంలో రూ.7.21 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన

పాలేరు జులై 29(ప్రజా కలం న్యూస్ )

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటనూ తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతోందన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండల పరిధిలో రూ.7.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. డాక్యా తండాలో రూ.1.41 కోట్లతో మంగళగూడెం-డాక్యా తండా రోడ్డు, పల్లెగూడెంలో రూ.5.80 కోట్లతో గొల్లగూడెం నుంచి ఎన్.ఎస్.పీ. మీదుగా పల్లెగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున కేవలం 9 రోజుల్లోనే రూ.9,200 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రూ.2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ ద్వారా 25 లక్షల మంది రైతులకు రూ.21,000 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గించామని వివరించారు. సన్న వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.

- నాలుగు విడతల్లో : నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలతో కలిపి ఇప్పటివరకు మొత్తం 7 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెండో విడతలో మిగిలిన గ్రామాలకు త్వరలోనే ఇళ్లు మంజూరు చేస్తామని, రాబోయే మూడో, నాలుగో విడతల్లో అర్హులైన ప్రతీ కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

- మహిళా సాధికారతే ధ్యేయం : రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని,

తరువాయి 2వ పేజీలో...



దేవాదాయ శాఖలో మరోసారి

# పదోన్నతుల పండుగ

### బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం వేదికగా భావోద్వేగభరితంగా సాగిన కార్యక్రమం

48 మంది ఉద్యోగులకు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరికి గ్రేడ్ 2, ఒకరికి గ్రేడ్ 1 ఈవోలుగా పదోన్నతి

15 మంది అర్హులైన అర్చకులకు /వారి కుటుంబ సభ్యులకు పదవీ విరమణ, డెత్ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు చేస్తూ ఉత్తర్వుల అందజేత

మంత్రి కొండా సురేఖ గారి సారథ్యంలో ఇప్పటికే గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3 ఈవోలుగా 168 మందికి ఉత్తర్వులు అందజేసిన దేవాదాయశాఖ

హైదరాబాద్, జూలై 29 (ప్రజాకలం) :

దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. బొగ్గుల కుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్(ఆడిటోరియం (దేవులపల్లి రామానుజరావు కళామందిరం) వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిలో 48 మంది ఉద్యోగులు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్ 2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్ 1 ఈవోలుగా మంత్రి సురేఖ గారి చేతులు మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు.

తరువాయి 2వ పేజీలో...

ఆగస్టు 3లోగా 100 శాతం

# డిజిటలైజేషన్ పూర్తి చేయాలి




- సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, జూలై 29 (ప్రజాకలం) :

ఓటరు జాబితా సవరణ కేవలం తప్పులు లేని ఓటర్ల జాబితా కోసమేనని తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎస్ఐఆర్ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆగస్ట్ 3వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 76 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు. 8 నియోజకవర్గాల్లో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. జీహెచ్ఎంసీతోపాటు రంగారెడ్డి, మేడ్చల్ తదితర పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. డిజిటలైజేషన్‌లో నిర్లక్ష్యం వహిస్తే బీఎల్ఓలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకే కుటుంబ సభ్యుల ఓట్లన్నీ.. ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల సమావేశాలను వీడియో తీయాలని జిల్లా కలెక్టర్లను సీఈఓ ఆదేశించారు. వీఐపీ, వీవీఐపీ ఓటర్ల మ్యాపింగ్ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎస్ఐఆర్‌కు సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పునరుద్ఘాటించారు.




# హాట్‌స్పాట్‌లపై ఫోకస్ పెట్టండి

- అధికారులకు జలమండలి ఎండీ ఆదేశాలు

హైదరాబాద్, జూలై 29 (ప్రజాకలం) :

నగరంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. హాట్‌స్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేస్తూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

తరువాయి 2వ పేజీలో...

అంబర్ పేట మహంకాళి బోనాల ఉత్సవాలకు

# విస్తృత ఏర్పాట్లు చేయండి

## ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు



హైదరాబాద్, జూలై 29 (ప్రజాకలం) :

అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆగస్టు 9న అంబర్ పేట్ మహంకాళి ఆలయంలో అమ్మవారి బోనాలు జరగనున్నందున ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిహెచ్ఎంసి, ట్రాన్స్ కో, పోలీస్, జలమండలి, వైద్యారోగ్యశాఖ, కల్చరల్ డిపార్ట్‌మెంట్ లు సమన్వయంతో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ బోనాలకు అధికసంఖ్యలో భక్తులు పాల్గొంటున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బోనాల ఉత్సవాలను తెలంగాణ ప్రజలు అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటారని, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ,

తరువాయి 2వ పేజీలో...

కట్టిన వారం రోజుల్లోనే

# కాళేశ్వరం ప్రాజెక్ట్ లీక్

## కాళేశ్వరం నుంచి నీటి చుక్క వాడకుండా అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ
## మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నాం
## కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



న్యూఢిల్లీ, జులై 29: కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి చుక్క కూడా వాడకుండా భారతదేశంలోనే అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణ అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన వారం రోజుల్లోనే లీక్ అయిందన్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి కూడా తెలుసునని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. సుమారు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నామని వివరించారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కానీ ఆ ప్రాజెక్ట్‌తో తాము అలాంటి రాజకీయాలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. ఇసుకలో కాళేశ్వరం ఫౌండేషన్ వేశారని గుర్తు చేశారు. ఐఐటీ బాంబే ఆఫ్రి కంపెనీతో సాయిల్ టెస్ట్ చేయించామని పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

డయల్ యువర్ ఎమ్మెల్యేలో

## జర్నలిస్టుల గోడుకు స్పందన

- అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇళ్ల స్థలాలు మంజూరు
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణరావు హామీ

4

## కలం కౌంటర్




సౌర విద్యుత్ ఉత్పాదనలో

# తెలంగాణపై దృష్టి ఎలా ఉంది..?

- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- పీఎం సూర్యఘర్ కింద సబ్సిడీలు, రుణాలు సులభతరం చేసినట్లు వెల్లడించిన కేంద్ర నూతన, పునరుత్పాదక శక్తి మంత్రి ప్రల్హాద్ జోషి



ఖమ్మం జులై 29(ప్రజా కలం న్యూస్ )

గృహ వినియోగదారులకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించడంతో పాటు, హరిత శక్తిని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన (ప్రవీ-హా+వీద్)' అమలు తీరుపై లోక్‌సభలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం ప్రశ్నించారు. తెలంగాణలో ప్రస్తుత పురోగతిపై ఆరా తీశారు. దీనికి కేంద్ర నూతన, పరుత్పాదక శక్తి మంత్రి ప్రల్హాద్ జోషి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆ వివరాలు ఇలా.. దేశంలో కోటి ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్‌లు అమర్చాలనే లక్ష్యంతో.. రూ. 75,021 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. జూలై 2024 నాటికి దేశవ్యాప్తంగా వివిధ కేపాసిటీలలో మొత్తం 40,07,355 రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటయ్యాయి. దీనిద్వారా 48,21,986 గృహాలు లబ్ధి పొందాయి.

తరువాయి 2వ పేజీలో...

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి...

కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామీణ రహదారులు, విద్యాసంస్థలు, తాగు నీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి ఆగిపోకుండా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం ఆర్‌డీవో ఎన్.శ్రీనివాస్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఈఈ మహేష్‌బాబు, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తుపై పెట్టుబడే అసలైన అభివృద్ధి**

ప్రభుత్వ విద్యా రంగంలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని వసతులు కల్పించి, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పోటీపడే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన మంత్రి ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.4 కోట్ల 85 లక్షల వ్యయంతో అదనపు వసతి గృహం, డైనింగ్ హాల్, వంటగది, అదనపు తరగతి గదులు, టాయిలెట్ బ్లాక్‌లు, వంట షెడ్లు, ఓవర్ హెడ్ ట్యాంక్, సోలార్ ఫెన్సింగ్ తదితర మౌళిక వసతుల నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద కుటుంబాల్లో జన్మించిన పిల్లలు కూడా కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా పోటీపడే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్య అందించాలనే సంకల్పంతో భారీ స్థాయిలో నిధులు కేటాయించామని అన్నారు. ఈ పాఠశాలలో రూ.4.85 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత విద్యార్థినులకు మరింత మెరుగైన వసతి, భద్రత, పరిశుభ్రత, విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుపై పూర్తి దృష్టి సారించేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. పేదరికం కారణంగా చదువు ఆగిపోవద్దనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని ఆశతో ఆశ్రమ పాఠశాలలకు పంపుతున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థినులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని చదువును జీవిత లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్య మాత్రమే జీవితాన్ని మార్చగల శక్తి అని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి నాణ్యమైన విద్య, మంచి విలువలు అందించాలని కోరారు. ప్రతి విద్యార్థిని సమాజానికి ఆదర్శంగా నిలిచే వ్యక్తిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఐటీడీఏ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. వ్యక్తిగత ఆసక్తితో పాఠశాలల్లో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయడం అభినందనీయం అని అన్నారు. ప్రభుత్వం విద్యను సంక్షేమ కార్యక్రమంగా మాత్రమే కాకుండా రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే పెట్టుబడిగా భావిస్తోందని, పేద కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరేలా అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతుల కల్పన జరుగుతున్నట్లు, విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి చేసుకొని బయటకు వెళ్లి బ్రతికేవిధంగా పాఠశాలలు తీర్చిదిద్దుతామన్నారు. పిల్లలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని, చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు. చదువు సమాజంలో గౌరవం, గుర్తింపు ఇస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఐటిడిఎ, భద్రాచలం పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రైమరీ పిల్లలకు ఉద్దీపకం కార్యక్రమం చేపట్టామని, దీనికి సంబంధించి ఉద్దీపకం 1, 2 పుస్తకాలు మంత్రివర్యులు ఆవిష్కరించారని, ఉద్దీపకం- 3 పుస్తకాన్ని ఇప్పుడు ఆవిష్కరిస్తారని అన్నారు. పిల్లల చదువు తర్వాత ఉపాధి దిశగా గైడెన్స్ కి వారధి కార్యక్రమం చేపట్టనున్నట్లు పీవో తెలిపారు. పిల్లల చదువుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏదులాపురం మునిసిపాలిటీ ఛైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయ్ చంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కట్టిన వారం రోజుల్లోనే

# కాళేశ్వరం ప్రాజెక్ట్ లీక్

మొదటి పేజీ తరువాయి...

బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని.. అంటే అది ఓపెన్ చేస్తే ప్రజలకు ఏమైనా అయితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కక్కుర్తి, అసమర్థత వలన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. అయితే కాళేశ్వరం విషయంలో తమకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని CWPRS రిపోర్ట్ ఇచ్చిందని గుర్తు చేశారు. చీణూరా మొదట ప్రిలిమినరీ రిపోర్ట్ నవంబర్ 23 ఇచ్చిందని అన్నారు. కమీషన్ల కోసం ఫౌండేషన్ చూసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు రూ. 1400 కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లు చెక్ రూపంలో ఇచ్చారని కల్వకుంట కవిత చెప్పారని..అది వాస్తవమని పేర్కొన్నారు. తనకు తెలిసి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్టు కూడా మేఘా సంస్థకు ఇవ్వలేదన్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐకి లేఖ రాశామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల్లో సీబీఐ విచారణ జరిపిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ధాన్యం కుంభకోణం చేసిన వారిని అరెస్ట్ చేస్తామన్నారు. గాదీజ టన్నులు తమ హయంలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

**హైడ్రాపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు**

హైడ్రాపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

**ఈనెల 31న ఎన్డీఎస్ఏ సమావేశం**

కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

**మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నాం..**

కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.

**నాసిరకం డిజైన్‌తోనే కాళేశ్వరం కూలింది..**

కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఫ్లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# వర్ధన్నపేటలో గురుపౌర్ణమి వేడుకలు

## పురవీధుల్లో సాయినాథుని శోభాయాత్ర..

**-మంగళహారతులు, పుష్పార్చనలతో మార్మోగిన వర్ధన్నపేట -సాయిబాబా ఆశీస్సులతో సుఖశాంతులు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు**



జులై 29 (ప్రజాకలం ప్రతినిధి): వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ సాయినాథుని ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వ్యవసాయదారుడు, సాయిభక్తుడు తుమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వర్ధన్నపేటతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య సాయినాథునికి మహామంగళహారతి నిర్వహించారు. అనంతరం అందంగా అలంకరించిన సాయినాథుని ప్రతిమను పురవీధుల్లో శోభాయాత్రగా ఊరేగించారు. శోభాయాత్ర సాగిన మార్గమంతా భక్తులు పూల వర్షం కురిపిస్తూ, కొబ్బరికాయలు కొట్టి, మంగళహారతులు ఇస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. "ఓం శ్రీ సాయినాథాయ నమః", "సాయిరాం" నామస్మరణలతో పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో హారతులు పట్టగా, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఏర్పాట్లను విజయవంతం చేశారు. శోభాయాత్ర అనంతరం ఆలయంలో ప్రత్యేక భజనలు, సత్సంగ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు తుమ్మల శ్రీధర్ మాట్లాడుతూ, గురుపౌర్ణమి పర్వదినాన సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వర్ధన్నపేటలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరగడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

మొదటి పేజీ తరువాయి...

వీరితో పాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15 మంది అర్చకులకు (వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్తర్వులను మంత్రి సురేఖ గారు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులు గా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్ర భారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు.
తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపా రు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పుష్కరాలు అంటే తెలంగాణ అనే స్థాయిలో రానున్న పుష్కరాలు చేపడతామని మంత్రి సురేఖ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో దేవాదాయ శాఖలో సంస్కరణల యుగానికి శ్రీకారం చుట్టామని, నియామకాలు, పదోన్నతులు, ఉద్యోగుల సంక్షేమం, భక్తులకు మెరుగైన సేవలు, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తూ, దేవాదాయశాఖను మరో స్థాయిలో నిలబెట్టేలా కార్యక్రమాలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడంతో ఈవోలుగా పదోన్నతులు అందుకున్న ఉద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన గుర్తింపు లభించడంతో వారంతా మంత్రి కొండా సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తాం

**కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బిసిలను ఏకం చేస్తాం**

**గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని విస్తరించిందికే ఆగస్టు 7న బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభ నిర్వహిస్తున్నాం**

**బీసీ రిజర్వేషన్లు లేని మహిళా బిల్లు, డి లిమిటేషన్ నువ్యతిరేకిస్తున్నాం**

**పస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాల్సిందే**

**బీసీ లెక్కలు తీసి బీసీల వాటా తేల్చకపోతే జెన్ జీ ఉద్యమం ఇక్కడ కూడా మొదలైతది**

**ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణలో కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ హెచ్చరిక**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జూలై 29 : దేశంలో సగభాగానికి పైగా ఉన్న బీసీల హక్కుల సాధన కోసం కోట్లాదిమంది బీసీలను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏకం చేసి గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తామనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవన్ లో ఆగస్టు 7న బెంగళూరులో జరిగే జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ను బీసీ సంఘాలు,విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాల నేతలతో కలిసి కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఆవిష్కరించారు



ఈ సందర్భంగా కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని విస్తరించడానికి ఆగస్టు ఏడో తేదీన ప్రతి సంవత్సరం జాతీయ ఓబీసీ మాసభలను ప్రతి రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ఢిల్లీ, ముంబై, నాగపూర్, హైదరాబాద్, తిరుపతి, అమృత్ సర్, గోవా లో నిర్వహించి ఈసారి బెంగుళూరులో నిర్వహిస్తున్నామన్నారు, బెంగళూరులో నిర్వహించే ఈ సభకు దేశం నలుమూలల నుండి వేలాదిమంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగనణ చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని, చట్టసభలలో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే ప్రధాన డిమాండ్ లపై జాతీయ సమావేశంలో చర్చించి భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం డిలీమిటేషన్ మరియు మహిళా బిల్లును పార్లమెంట్ లో ఆమోదించుకోవాలని చూస్తుందని, బీసీల రాజకీయ రిజర్వేషన్లు కల్పించకుండా మహిళా బిల్లు, డిలిమిటేషన్ బిల్లును పెట్టిన, ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో వ్యతిరేకించి ఆమోదించకుండా అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు మహిళా బిల్లు, డీలిమిటేషన్ వలన బీసీలకు ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేదని, కేవలం అగ్రకులాల రాజకీయ ప్రయోజనాల కోసమే మహిళా బిల్లు డీలిమిటేషన్ బిల్లును తీసుకొస్తున్నారన్నారు. మహిళా బిల్లు డీలిమిటేషన్ మాటున మరొకసారి అగ్రకులాల భార్యలకు, కుమార్తెలకు, కుటుంబ సభ్యులకు చట్టసభలో ప్రవేశం దొరుకుతుందే తప్ప,బీసీలకు ఒరిగేది ఏమీ లేదన్నారు, బీసీ ఆకాంక్షలను గౌరవించకపోతే జెన్ జీ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమం దేశవ్యాప్తంగా మొదలు పెడతామని కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముకురాల చంద్రశేఖర్ గౌడ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్, బిసి విద్యార్థి సంఘం కోఆర్డినేటర్ కొప్పుల చందు గౌడ్, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాసురి జ్ఞానేశ్వర్, మహమదాబాద్ మండల అధ్యక్షుడు వేణు గౌడ్ మధు, తదితరులు పాల్గొన్నారు..

# హాట్‌స్పాట్‌లపై ఫోకస్ పెట్టండి

మొదటి పేజీ తరువాయి...

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులను జలమండలి ఎండీ అప్రమత్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో వరద నీటి తొలగింపు, సీవర్ జెట్టింగ్ యంత్రాల పనితీరును డీజీఎంలు తనిఖీ చేయాలన్నారు. రహదారులపై మ్యాన్‌హోళ్ల వద్ద సీవరేజీ ఓవర్‌ఫ్లో ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అశోక్ రెడ్డి సూచించారు. ఇళ్ల వద్ద నిల్వ ఉండే మురుగు నీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. లోతైన మ్యాన్‌హోళ్లు, మురుగు ఉప్పొంగే హాట్‌స్పాట్లను సందర్శించి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా సమయంలో నీటి నాణ్యతను తప్పనిసరిగా పరీక్షించాలని ఆదేశించింది. తాగునీరు కలుషితం కాకుండా బస్తీలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనులు చేపట్టే ప్రతి ప్రాంతంలో తప్పనిసరిగా బారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది హెల్మెట్లు, గ్లౌజులు, గమ్‌బూట్లు ధరించి భద్రతా ప్రమాణాలు పాటించాలని జలమండలి ఎండీ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో క్లోరిన్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖ.. సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. నగర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని జలమండలి తరఫున విజ్ఞప్తి చేశారు. నీటి సరఫరా, సీవరేజీ సమస్యలపై జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కు ఫోన్ చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సూచించారు.

## అంబర్ పేట మహంకాళి బోనాల ఉత్సవాలకు

# విస్తృత ఏర్పాట్లు చేయండి

మొదటి పేజీ తరువాయి...

తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు బల్మూర్ వెంకట్, బిసి సంక్షేమశాఖ కమిషనర్ బాలమాయదేవి, ఎస్ పిడిసిఎల్ ఎం.డి.జితేష్ వి.పాటిల్,సమాచార,పౌర సంబంధాలశాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, వాటర్ వర్క్స్ జిఎం, ఆర్ టిసి ఇడి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ ఉత్పాదనలో

# తెలంగాణపై దృష్టి ఎలా ఉంది..?

మొదటి పేజీ తరువాయి...

నేషనల్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు రూ. 39,930 కోట్ల విలువైన 21,31,331 రుణ దరఖాస్తులు మంజూరు కాగా, రూ. 31,652 కోట్ల మేర రుణాలు పంపిణీ అయ్యాయి.

**సరళతర నిబంధనలు..** పథకం అమలును మరింత వేగవంతం చేయడానికి కేంద్రం అనేక చర్యలు చేపట్టింది. దరఖాస్తు చేసుకున్న 7 రోజుల్లోగా సాంకేతిక అనుమతులు, నెట్-మీటరింగ్ ఏర్పాటు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. జాతీయ బ్యాంకులతో కూడిన అనుసంధానం ద్వారా... రుణాలను అందిస్తున్నారు. లోడ్ పెంపుదల పరిమితిని 10 కిలోవాట్ల వరకు పెంచడంతో పాటు భౌతిక ఒప్పందాల అవసరం లేకుండా ఆన్‌లైన్ విధానాన్ని సులభతరం చేశారు. తెలంగాణలో కేపాసిటీల వారీగా సోలార్ ప్రగతి ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్రంలో వివిధ కేపాసిటీల వారీగా ఏర్పాటైన సిస్టమ్‌లు, లబ్ధి పొందిన కుటుంబాల వివరాలు ఇలా.

(Up to 2 kWp): రాష్ట్రంలో ఈ కేపాసిటీ కింద 98 సోలార్ సిస్టమ్‌లు ఏర్పాటవగా, దీని ద్వారా 144 కుటుంబాలు లబ్ధి పొందాయి.

(2 - 3 kWp): ఈ విభాగంలో 7,502 సిస్టమ్‌లు ఏర్పాటయ్యి, సరిగ్గా అదే సంఖ్యలో 7,502 కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చాయి.

(Above 3 kWp): భారీ కేటగిరీ అయిన ఈ విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా 46,630 సోలార్ సిస్టమ్‌లు ఏర్పాటయ్యాయి, దీని ద్వారా 61,812 కుటుంబాలు లబ్ధి పొందాయని వివరించారు.

## నేడు, రేపు జిల్లాలో అతి భారీ వర్షాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ బి. సత్య ప్రసాద్

24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

అత్యవసర పరిస్థితుల్లో 7989193131కు సమాచారం ఇవ్వాలి

జగిత్యాల ప్రతినిధి జూలై 29 (ప్రజాకలం) వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు జూలై 29, 30 తేదీల్లో జగిత్యాల జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ న్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. జిల్లాలో ఎలాంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని, ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాల సమయంలో అత్యవసర అవసరాలు మినహా ప్రజలు బయటకు వెళ్లకుండా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. వాగులు, వంకలు, చెరువులు, వరద నీటి ప్రవాహాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు లేదా ఇబ్బందులు ఎదురైనా వెంటనే 7989193131 నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయక చర్యలు చేపడతారని వెల్లడించారు. ప్రజలు అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తమ ప్రాణ, ఆస్తులను రక్షించుకునేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



## ఇంటింటికి మొక్కల పంపిణీ



ధర్మారం, జూలై 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కమ్మర్ ఖాన్ పేట గ్రామం లో బుధవారం రోజు న హరిత తెలంగాణ కార్యక్రమం లో భాగంగా గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యం లో మొక్కల పంపిణీ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామం లోని ప్రతి ఇంటికీ 5 మొక్కల చొప్పున ఫల, నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హరితహారం లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాము లు కావాలని ప్రభుత్వం అందిస్తున్న మొక్కలను కేవలం నాటడంతో ఆగ కుండా వాటిని చెట్లుగా పెంచే బాధ్యత మనందరి పై ఉందని. పచ్చదనం పెరిగితేనే మన గ్రామం మన భవి ష్యత్తు బాగుంటుందని గ్రామ సర్పంచ్ మహేష్ పిలుపు నిచ్చారు. మొక్కలు అందుకున్న గ్రామస్తులు సర్పంచ్ చొరవను అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామం లో పచ్చదనం పెరుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఏఎన్ఎమ్, వి.ఓ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సమీక్ష సమావేశం




ఇబ్రహీంపట్నం జూలై 29( ప్రజా కలం ప్రతినిధి ) మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని మండల స్థాయి ప్రత్యేక అధికారి జయరాజ్ అధ్యక్షతన ఎంపిడిఓ గణేష్ పర్యవేక్షణలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశం ప్రతి 45 రోజులకు ఒకసారి ఎంపిడిఓ పర్యవేక్షణలో మండల స్థాయి ప్రత్యేక అధికారి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశంలో సర్పంచ్ మండల స్థాయి అధికారులతో బిల్డింగ్ కెపాసిటీ,ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం ల పైన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం లో చర్చించారు. కార్యక్రమంలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు వారి శాఖల సంబంధించిన వివరాలను చదివి, వాటి పైన సర్పంచ్ లతో చర్చించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ గణేష్,తహసీల్దార్ వర ప్రసాద్,ఎంపీఓ ఏవి రామకృష్ణారావు, మండల విద్యాధికారి మధు.వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు.. - అన్నప్రసాదం స్వీకరణ



జగిత్యాల్ ప్రతినిధి జూలై 29 (ప్రజాకలం) రాయికల్ గురు పౌర్ణమి సందర్భంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ సాయిబాబా మందిరంలో నిర్వహించిన అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించి భక్తులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు తాటిపర్తి సీకే రెడ్డి, బర్కం మల్లేష్, గోపి రాజిరెడ్డి, అరిరెడ్డి, రాజేందర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, నాయిని శ్రీనివాస్, విష్ణు, మురళి, హరీష్ రావు, రవి, శ్రీధర్ రెడ్డి, కొక్కు శేఖర్, రఘునాథ్, బుల్లెట్ రాజిరెడ్డి, కాటిపల్లి నారాయణ, సురకంటి రాజిరెడ్డి, దర్శకుమార్, హన్మండ్లు, రాజు, నల్ల గంగారెడ్డి, గంగాధర్, స్వామి, రొట్టె శ్రీను, ఎండీ రుక్కు, ప్రణయ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై జిల్లా పోలీసుల అప్రమత్తత

- వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్పీ క్షేత్రస్థాయి పరిశీలన

- ప్రజల భద్రతే లక్ష్యంగా కీలక ఆదేశాలు.. వాగులు, వంకలు దాటొద్దని హెచ్చరిక






జగిత్యాల ప్రతినిధి జూలై 29 (ప్రజాకలం) జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ జిల్లా పోలీసు శాఖ అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వరద ప్రభావిత ప్రాంతాలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం పోలీసు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించి రాకపోకలను పునరుద్ధరించాలని, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. వరద నీరు ప్రవహిస్తున్న వాగులు, వంకలు, కల్వర్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉరుములు, మెరుపుల సమయంలో గ్రామస్తులు అడవి ప్రాంతాలకు వెళ్లకుండా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లో నీటిమట్టాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితులను ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. చేపల వేట, ఈత, వరద నీటిలోకి వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని ఆదేశించారు. ప్రతి పోలీసు వాహనంలో తాళ్లు, లైఫ్ జాకెట్లు, లైఫ్ బోయ్‌లు లేదా టైర్ ట్యూబులు వంటి రక్షణ సామగ్రి సిద్ధంగా ఉంచాలని, విధుల్లో ఉన్న ప్రతి పోలీసు సిబ్బంది తప్పనిసరిగా రెయిన్‌కోట్లు వెంట తీసుకెళ్లాలని ఎస్పీ ఆదేశించారు. విద్యుత్ తీగలు తెగిపోవడం లేదా స్తంభాలు దెబ్బతిన్న ఘటనలు గుర్తిస్తే వెంటనే విద్యుత్ శాఖతో సమన్వయం చేసి చర్యలు చేపట్టాలని సూచించారు. మూసుకుపోయిన డ్రైనేజీలను రెవెన్యూ శాఖ సహకారంతో జేసీబీల ద్వారా శుభ్రం చేసి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని, వాగులు, వంకలు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనీయవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు.

## ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను రెండు రోజుల్లో పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

- బీఎల్వోలు నమోదు చేసిన వివరాలను ఈఆర్వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలి

- సంక్షేమ పథకాలకు ఓటరు జాబితాతో సంబంధం లేదని ప్రజలకు అవగాహన కల్పించాలి



జగిత్యాల ప్రతినిధి జూలై 29 (ప్రజాకలం) ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, మరో రెండు రోజుల్లో అన్ని డేటా లోపాలను సరిదిద్దాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులనుఆదేశించారు. హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ పురోగతి, డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలను సమీక్షించారు. జగిత్యాల ఐడీఓసీ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.బీఎల్వోలు నమోదు చేసిన వివరాల్లో పొరపాట్ల వల్ల అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్న సుదర్శన్ రెడ్డి, ప్రతి నమోదును ఈఆర్వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలని ఆదేశించారు. రెండు రోజుల్లోగా లోపాలను సరిచేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న డిజిటలైజేషన్ పనులను వేగవంతం చేయాలని సూచించిన ఆయన, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, తప్పుడు ప్రచారాన్ని వెంటనే ఖండించాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. అలాగే రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 88.43 శాతం డిజిటలైజేషన్ పూర్తైందన్నారు. కోరుట్లలో 87.74 శాతం, జగిత్యాలలో 85.63 శాతం, ధర్మపురిలో 92.06 శాతం డిజిటలైజేషన్ పూర్తైనట్లు తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, అన్ని నమోదులను క్షుణ్ణంగా పరిశీలించి లోపాలను సరిదిద్దుతామని వెల్లడించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం చేసిన బీఎల్ఓలు,సహాయకులకు సన్మానం



ఇబ్రహీంపట్నం జూలై 29( ప్రజా కలం ప్రతినిధి) మండలం లోనివేములకుర్తి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా నవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్ఓలు, ఎన్యుమరేటర్ సహాయకులను గ్రామ ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరించడం, అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చడం, తప్పులను సవరించడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బంది సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి స్థాయిలో నిర్వహించిన బీఎల్ఓలు కుమారం మాధవి, లోక సరిత, పుష్పాల రమ్య, అలాగే ఎన్యుమరేటర్ ఫారాలు నింపడంలో సహకరించిన అరె రాకేష్, పొన్నం గణేష్, అరె ప్రణీత్, మైలారపు నవీన్ లను, గ్రామ పంచాయతీ కార్యదర్శి ముదాం బాలచందర్ ను గ్రామ సర్పంచ్ తరి రామానుజం, మాజీ సర్పంచ్ నున్నం నవ్యశ్రీ, నాయకులు నున్నం సత్యంలు వేర్వేరుగా శాలువాలు కప్పి సన్మానించారు.అనంతరం సర్పంచ్ తరి రామానుజం, మాజీ సర్పంచ్ నున్నం నవ్యశ్రీ లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమైందని, ప్రతి అర్హుడైన వ్యక్తి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్ఓలు ఎంతో శ్రమించి పనిచేశారని అన్నారు. ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నున్నం సత్యం,వార్డు సభ్యులు దోనికెన రాజేష్, నాంపల్లి వెంకటాద్రి,కోటగిరి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన..

## నిందితుడికి 3 ఏళ్ల జైలు శిక్ష

రూ.6,500 జరిమానా.. బాధిత బాలికకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని పోక్సో ప్రత్యేక కోర్టు తీర్పు

జగిత్యాల ప్రతినిధి జూలై 29 (ప్రజాకలం) జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.6,500 జరిమానా విధిస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు కీలక తీర్పు వెలువరించింది. అలాగే బాధిత బాలికకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. 2024లో నమోదైన ఈ కేసులో నిందితుడు మండల రాజేష్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ రఘుచందర్, ఎస్ఐ సదాకర్ దర్యాప్తు పూర్తి చేసి ఆధారాలను ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టుకు సమర్పించారు. ప్రభుత్వ అభియోజకుడు రామకృష్ణారావు సాక్ష్యాధారాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టగా, విచారణ అనంతరం ప్రిన్సిపల్ జిల్లా & సెషన్స్ జడ్జి (ఎఫ్ఏసీ), ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ఫర్ పోక్సో కేసెస్ న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ.6,500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధిత బాలికకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని కూడా ఆదేశించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రభుత్వ అభియోజకుడు రామకృష్ణారావు, దర్యాప్తు అధికారి డీఎస్పీ రఘుచందర్, అప్పటి ఎస్ఐ సదాకర్, సీఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సీఎంఎస్ కానిస్టేబుల్ శ్రీధర్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలని ఆర్డీఓ జీవాకర్ రెడ్డి

ఎస్ఐఆర్ ప్రక్రియపై కోరుట్లలో రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 29 (ప్రజా కలం) కోరుట్ల,ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కోరుట్లలో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి, ఓటరు నమోదు అధికారి ఎల్. జీవాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు, బీఎల్ఏల సమన్వయంతో సంబంధిత పోలింగ్ స్టేషన్ల పరిధిలో మరణించిన ఓటర్లు, డబుల్ ఓటర్లు, వలస వెళ్లిన ఓటర్లను గుర్తించి "మార్క్ అన్‌కలెక్టబుల్ రీజన్" ద్వారా తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.అలాగే ఇంకా పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో కోరుట్ల తహసీల్దార్ డి. కృష్ణ చైతన్య, మెట్‌పల్లి తహసీల్దార్ ఎన్. నీతా, మల్లాపూర్ తహసీల్దార్ రాంచందర్, ఇబ్రహీంపట్నం నాయబ్ తహసీల్దార్ ప్రసాద్, కోరుట్ల నాయబ్ తహసీల్దార్ ఎం.డి. ఫారుఖ్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో భారీ వర్షాలు..

- అప్రమత్తమైన మున్సిపల్ యంత్రాంగం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 29 (ప్రజాకలం) కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపకి కాలువలు, వరద నీటి కాలువలు, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ కాకుండా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది విస్తృతంగా పర్యటించారు. వరద నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా జేసీబీ సహాయంతో కాలువలను శుభ్రపరచి నీటిని మళ్లించారు. 11వ వార్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ముంపును గురికావడంతో వెంటనే జేసీబీతో కాలువలు ఏర్పాటు చేసి వరద నీటిని మళ్లించారు. ఎత్తు ప్రాంతాల నుంచి వచ్చిన నీటిని మోటార్ల సహాయంతో బయటకు పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల విద్యార్థులను వారి ఇళ్లకు సురక్షితంగా పంపించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి ని కలిసిన యువకులు

ఎండపల్లి, జూలై 29 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలం లోని ఎండపల్లి, రాజారాంపల్లి, సూరారం గ్రామాల యువకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. మద్దుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత ముందుండి రాష్ట్ర ప్రభు త్వం చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందేలాచూస్తూ ప్రధాన ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాలను జనం లో ఎప్పటి కప్పుడు ఎండ గడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేలా పార్టీ కోసం నడుం బిగించి పని చేయాలని అలా చేసే యువకులందరికీ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో సుదమల్ల వంశీ, దేవి ప్రవీణ్, కల్వల సాయి కుమార్, ప్రణయ్, చందు, రమేష్, వంశీ, సంతోష్, విష్ణు, ప్రశాంత్, రామ్మహేందర్, తిరుపతి, శేఖర్, రాకేష్, వేణు, పలు గ్రామాల యువకులు పాల్గొన్నారు.



ప్రజా కలం

గురువారం, జూలై 30, 2026

# విద్యామంత్రులకు ఏమౌతోంది..

విద్యార్థుల నిరసనల అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. దీంతో ఆయన మోదీ ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖలో గడువు ముగియక ముందే బాధ్యతల నుంచి తప్పుకున్న మంత్రుల జాబితాలో చేరిపోయారుభారత విద్యా వ్యవస్థపై జంతర్ మంతర్ వద్ద మొదలైన ప్రశ్నలు, వారం రోజుల్లోనే దేశవ్యాప్త యువజన ఆందోళనగా మారాయి. కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్లను ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమ ముగింపును ప్రకటించారు.అయితే, ఈ ఉద్యమం భారత విద్యా వ్యవస్థ, పరీక్షల నిర్వహణ తీరు, ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఒక కొత్త చర్చకు తెరలేపింది. ఇప్పుడు ప్రశ్నలు కేవలం ప్రస్తుత విద్యాశాఖ మంత్రిపైనే కాకుండా, మోదీ ప్రభుత్వ హయాంలో విద్యా మంత్రిత్వ శాఖ నడిచిన మొత్తం దిశపైనే వ్యక్తమవుతున్నాయి. 2014 నుంచి ఇప్పటివరకు స్మృతి ఇరానీ, ప్రకాశ్ జావదేకర్, రమేశ్ పోఖ్రియాల్ 'నిశంక్', ధర్మేంద్ర ప్రధాన్ నాయకత్వంలో విద్యా మంత్రిత్వ శాఖ సరికొత్త విద్యా విధానాన్ని, సంస్థాగత మార్పులను, భావజాలపరమైన ఎన్నో చర్చలను చూసింది. ఈ సంవత్సరాలలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడం కంటే భావజాల మార్పులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని విమర్శకులు ఆరోపిస్తుండగా, ప్రభుత్వం మాత్రం దీనిని ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న నిర్మాణాత్మక సంస్కరణల ప్రక్రియగా పేర్కొంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో, మోదీ హయాంలోని నలుగురు విద్యాశాఖ మంత్రుల పాత్రను ఏ కోణంలో చూడాలనే ప్రశ్నను ప్రస్తుత వివాదం మరోసారి తెరపైకి తెచ్చింది. 12 ఏళ్ల మోదీ ప్రభుత్వంలో విద్యా మంత్రిత్వ శాఖ మాత్రమే నలుగురు వేర్వేరు మంత్రుల మారిన ఏకైక కీలక శాఖగా నిలిచింది. అదే సమయంలో హోం, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక, రక్షణ, ఆరోగ్య వంటి మంత్రిత్వ శాఖలలో మాత్రం దాదాపు స్థిరత్వం కొనసాగింది. ముఖ్యమైన విషయమేమిటంటే, ఈ ముగ్గురు మాజీ విద్యాశాఖ మంత్రులు పదవుల నుంచి తప్పుకున్న కొద్ది సంవత్సరాలకే వివిధ కారణాల వల్ల కేంద్ర క్యాబినెట్ నుంచి కూడా పూర్తిగా కనుమరుగయ్యారు. సమాచార-ప్రసార శాఖలో గత 12 ఏళ్ల వ్యవధిలో ఏడుగురు కేంద్ర మంత్రులు, సంస్కృతి మంత్రిత్వ శాఖలో ఐదుగురు కేంద్ర మంత్రులు మారారు. మోదీ ప్రభుత్వ మొదటి విడత పదవీకాలంలో స్మృతి ఇరానీ, ప్రకాశ్ జావదేకర్ మానవ వనరుల వికాస మంత్రిత్వ శాఖ బాధ్యతలను నిర్వహించారు. మోదీ 2.0 హయాంలో ఈ బాధ్యత రమేశ్ పోఖ్రియాల్ నిశంక్‌కు దక్కింది. అయితే, 2021లో జరిగిన క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రిగా నియమించారు. ఆయన రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ మద్దతుదారులు నెల రోజుల పాటు జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు కూర్చున్నారు, చివరికి కేంద్ర ప్రభుత్వం ఆ ఒత్తిడికి తలొగ్గింది. పార్లమెంటులో నీట్ లీక్ వ్యవహారంపై చర్చ జరపడానికి మోదీ ప్రభుత్వం అంగీకరించింది, కానీ, రాజీనామా డిమాండ్‌ను చర్చకు షరతుగా పెట్టవద్దని ప్రతిపక్షాలకు కోరుతూ వచ్చింది. నీట్ పరీక్ష లీక్ కేసును పక్కన పెడితే, సంఘ్‌కు సంబంధించిన అన్ని ప్రధాన లక్ష్యాలను ధర్మేంద్ర ప్రధాన్ ఎలాంటి హడావుడి లేకుండా అమలు చేయడంలో విజయం సాధించారు..2014లో ఏర్పాటైన మొదటి మోదీ క్యాబినెట్‌లో ధర్మేంద్ర ప్రధాన్‌ను పెట్రోలియం శాఖ మంత్రిగా నియమించారు. ఆ తర్వాత మోదీ 2.0లో ఆయన విద్యాశాఖ మంత్రి అయ్యారు, మోదీ 3.0 పదవీకాలంలోనూ ఆ బాధ్యతల్లోనే కొనసాగారు. ఆయన పదవీకాలంలో జాతీయ విద్యా విధానానికి ఊతం లభించింది. మాతృభాష, పలు భాషల్లో విద్యను ఆయన ప్రోత్సహించారు. కానీ, త్రిభాషా సూత్రంపై తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంతో సుదీర్ఘకాలం పాటు వివాదాలకు కేంద్రబిందువుగా నిలిచారు.. రాజకీయ జోక్యం, 'హిందీ రుద్దడం' లాంటి ఆరోపణలను ప్రత్యర్థులు ఆయనపై గుప్పించారు, దీనివల్ల విద్యా విధానం కేంద్రం వర్సెస్ రాష్ట్రాల వివాదంగా మారింది. మోదీ పాలనలో విద్యాశాఖలో అవలంబించిన విధానాలన్నీ వామపక్ష భావజాలాన్ని తొలగించే లక్ష్యంతోనే అమలయ్యాయని శరద్ గుప్తా పేర్కొన్నారు. భారత విద్యా వ్యవస్థ నుంచి వామపక్ష విద్యా విధానాన్ని తొలగించడమే సంఘ్ ప్రధాన లక్ష్యం..2014లో స్మృతి ఇరానీని మానవ వనరుల అభివృద్ధి(హెచ్ఆర్డీ) మంత్రిగా నియమించినప్పుడు, ఆమె రాహుల్ గాంధీ చేతిలో ఓడిపోయిన తర్వాత క్యాబినెట్‌లో భాగమయ్యారు. మోదీ రెండవ విడత పదవీకాలంలో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పేరును మార్చారు. జాతీయ విద్యా విధానంలోని ప్రధాన సిఫార్సులలో భాగంగా 'విద్యపై మరింత దృష్టి పెట్టడానికి' కేంద్ర ప్రభుత్వం ఈ మార్పు చేసింది. 1985 కంటే ముందు ఈ శాఖను 'విద్యా మంత్రిత్వ శాఖ' అనే పిలిచేవారు. అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ పాలనలో దీని పేరును మార్చారు. అప్పట్లో 'విద్యను మరింత విస్తృత కోణంలో చూడటం' దీని వెనుక ఉన్న ఉద్దేశంగా చెప్పారు. 2014 లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్ ప్రకారం, స్మృతి ఇరానీ చదువు 12వ తరగతి వరకే సాగింది. దీనిని కాంగ్రెస్ ఒక పెద్ద అంశంగా మార్చింది. అయితే, ఆమె పార్లమెంటులో హిందీ, ఇంగ్లీష్ భాషల్లో తన వాదనను చాలా స్పష్టంగా, బలంగా వినిపిస్తారని చెబుతూ బీజేపీ ఈ విమర్శలను తోసిపుచ్చింది. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాతే నూతన విద్యా విధానంపై కసరత్తు మొదలైంది. మంత్రిత్వ శాఖలో స్మృతి ఇరానీ పదవీకాలంలో నూతన విద్యా విధానానికి సంబంధించిన పనులు ప్రారంభం కాగా, మోదీ హయాంలోని మూడవ విద్యాశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ 'నిశంక్' సమయంలో దీనిని అమలు చేశారు. భారతదేశంలో నూతన విద్యా విధానం 34 సంవత్సరాల తర్వాత 2020లో అమల్లోకి వచ్చింది. దీనిని మోదీ పదవీకాలంలో ఒక పెద్ద అడుగుగా భావిస్తారు. నూతన విద్యా విధానంలో విద్యా బడ్జెట్‌ను జీడీపీలో ఆరు శాతంగా ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నలుగురు విద్యాశాఖ మంత్రుల హయాంలో దాదాపు ప్రతి విశ్వవిద్యాలయంలోనూ అధ్యాపకుల ఎంపికలో భావజాలానికే పెద్దపీట వేశారు. ఈ విధంగా భవిష్యత్తులో ప్రభుత్వం మారినప్పటికీ, కనీసం రెండు తరాల పాటు విద్యా సంస్థలపై సంఘ్ తన ప్రభావాన్ని నిలుపుకోగలుగుతుంది" అన్నారు. వామపక్షాల పట్టుగా భావించే జేఎన్‌యూలో 2022లో శాంతిశ్రీ ధూళిపూడి పండిట్‌ను వైస్ ఛాన్సలర్‌గా నియమించారు. ఈ విశ్వవిద్యాలయ చరిత్రలోనే తొలి మహిళా వైస్ ఛాన్సలర్‌గా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో తనకున్న అనుబంధాన్ని బహిరంగంగా అంగీకరించిన వ్యక్తిగా ఆమె గుర్తింపు పొందారు. అశాస్త్రీయ ప్రకటనల వల్ల రమేశ్ పోఖ్రియాల్ వివాదాల్లో చిక్కుకున్నారు. 'చరక మహర్షి అణు-పరమాణువులను కనుగొన్నారు' అని కూడా ఆయన వ్యాఖ్యానించారు. కోవిడ్ సమయంలో జేఈఈ-నీట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించిన తర్వాత ఆయనపై ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనికి వ్యతిరేకంగా పౌరులు కోర్టుకు కూడా వెళ్లారు, అక్కడ తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చింది. అయితే, అప్పట్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు, ఇది వివాదాస్పదమైంది. కోవిడ్ బారిన పడిన తర్వాత, అనారోగ్య కారణాల వల్ల రమేశ్ పోఖ్రియాల్ తన పదవికి రాజీనామా చేశారని అంటారు. కానీ, ఆ తర్వాత ఆయన మోదీ క్యాబినెట్ నుంచి పూర్తిగా తప్పుకున్నారు. ఆ స్థానంలో ధర్మేంద్ర ప్రధాన్ 2021 నుంచి జూలై 2026 వరకు ఈ బాధ్యతలను నిర్వహించారు.

# అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి

## గ్రామాలల్లో గల సమస్యలను గుర్తించి పరిష్కరించాలి - మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్



వెల్గటూర్, జూలై 29, ప్రజాకలం ప్రతినిధి :

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు గ్రామాలల్లో గల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించే దిశగా బాధ్యతాయుతంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. బుధవారం వెల్గటూర్ మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన "మండల అభివృద్ధి సమీక్షా" సమావేశంలో మంత్రి లక్షన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, గ్రామ పంచాయతీల అవసరాల పై అధికారులు, సర్పంచులతో చర్చించారు. ఈ సందర్భంగా స్థంభంపల్లి సర్పంచ్ భూపెల్లి రాజయ్య మాట్లాడుతు గ్రామంలో వాటర్ ట్యాంక్ ఉన్నప్పటికీ అన్ని వీధులకు పైపు లైన్ లేకపోవడంతో నీటి సరఫరా ఇబ్బందికరంగా మారిందని, గ్రామంలో కొన్నిచోట్ల లూజు వైర్ల సమస్య ఉందని తెలిపాడు. జగదేవ్ పేట సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ కొన్ని వీధులల్లో డ్రైనేజీలు లేకపోవడం వలన మురుగు నీరు రహదారుల పై ప్రవహిస్తుందని, డ్రైనేజీ నిర్మాణనాల కోసం నిధులు మంజూరు చేయాలనీ కోరారు. , నూతనంగా కొన్ని విద్యుత్ స్తంభాలు కావాలని తెలిపాడు. పాసిగామ సర్పంచ్ శిరీష మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం అసంపూర్తిగా ఉందని దాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ భూమిలో పేద వారికి పట్టాలను అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ మండలంలో గల సమస్యలన్నింటిని గుర్తించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలకు ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం చేయకుండా, అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం ఎస్ఐఆర్ ( ప్రక్రియను వంద శాతం పూర్తి చేసిన బీఎల్ఓలను మంత్రి సన్మానించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారు లు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

గొల్లపల్లి జూలై 29 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు గురు శిష్యుల బంధం, గురువుల విశిష్ట విలువలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు గురు వందనం సమర్పించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా రాష్ట్ర శిక్షణ సమన్వయకర్త తాడూరి శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, సన్మార్గం, ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని, గురువులు చూపిన బాటలో నడిచి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మెన కుమార్ మాట్లాడుతూ మన జీవితాల్లోని అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగులను నింపే పవిత్రమైన మూర్తులు గురువులు విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే లయన్స్ క్లబ్



'వి సర్వ్' అనే సూత్రంతో పనిచేస్తుందని ఆ సేవా భావాన్ని మనకు నేర్పింది కూడా మన గురువులే" అని పేర్కొన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతూ.. తమ విద్యాలయంలో గురు పౌర్ణమి పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థులకు ఇది ఎంతో స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి సట్ట సురేష్, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు జలజ, జ్యోతిరాణి, స్రవంతి, అనూష, సుస్మిత, శ్యామల,గంగ జమున, లత,శైలజ, భానుప్రియ, మహేశ్వరీ, వనజ, విజయలక్ష్మి,మంగమ్మ లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో పకడ్బందీగా జలసిరి అమలు చేయాలి



## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,జూలై 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

భూగర్భ జలాలను పెంపొందించి ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ జలసిరి కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు,గ్రామీణాభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కార్యక్రమాల అమలు తీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీ జీ రామ్ జీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పిస్తూ వారి అంగీకారంతో పంటకుంటలు ఏర్పాటు చేయాలని,ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి పంటకుంటల ఏర్పాటులో ప్రత్యేక చొరవ చూపాలని,ముఖ్యంగా ప్రతి ఆయిల్‌పామ్ రైతు తప్పనిసరిగా ఫార్మ్‌పాండ్ ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి బోర్‌వెల్ వద్ద రీచార్జ్ పిట్ ఏర్పాటు చేసి భూగర్భ జలాల పునరుద్ధరణకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లకు అర్హుల ఎంపికను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సెప్టెంబర్ 15లోపు పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మొదటి విడతలో మంజూరు కాకుండా పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లతో పాటు గుడిసెల్లో నివసిస్తున్న అర్హుల కోసం ప్రతిపాదించిన గృహాల వివరాలను రేపటిలోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇంటి స్థల స్లాబ్ విస్తీర్ణం 750 చదరపు గజాలకు మించకుండా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి 90 రోజుల ఉపాధి హామీ పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు,వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో అందేలా పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరేందర్,డి.ఆర్.డి.ఓ.కాళిందిని , పీడీ హౌసింగ్ రాజేశ్వర్,ఎంపీడీవో లు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎమ్మెల్యే'లో జర్నలిస్టుల గోడుకు స్పందన

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇళ్ల స్థలాలు మంజూరు

### పెద్దపల్లిలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థల కేటాయింపు -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణరావు హామీ

పెద్దపల్లి,జూలై 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్,స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు భరోసా ఇచ్చారు. ఔఎ2చీవఖం ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం బుధవారం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే-ఐజేయు పెద్దపల్లి మండల అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ వీరమల్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్యేతో ఫోన్ ద్వారా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల వేళ జర్నలిస్టులకు ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ..గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలకుల నిర్లక్ష్యంతో ఇళ్ల స్థలాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే తమ గోడును వెళ్లగక్కుతున్నామని,పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం కోసం అనువైన స్థలాన్ని కేటాయించాలని,జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి కుటుంబాలకు అండగా నిలవాలని




కోరారు. దీనిపై ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సానుకూలంగా స్పందిస్తూ..ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ త్వరలోనే ఇళ్ల స్థలాలు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని,ప్రెస్ క్లబ్ భవనం కోసం స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో ఈ ప్రత్యేక కార్యక్రమం ముగిసింది.

# అప్రమత్తంగా ఉండాలి.. భద్రత చర్యలు తీసుకోవాలి

## - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల ప్రతినిధి జులై 29 (ప్రజాకలం) జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల, ఆకుసాయిపల్లి గ్రామాల పరిధిలో ఉన్న లో-లెవల్ వంతెనపై వరద నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. వంతెనపై ప్రవహిస్తున్న వరద నీటి పరిస్థితిని అధికారులు వివరించగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వంతెనను దాటేందుకు ప్రయత్నించవద్దని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# బాలసదన్‌లో భద్రతా వైఫల్యం

## - ఇద్దరు బాలికలు పరారీ

పెద్దపల్లి,జూలై 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీలో ఉన్న బాలసదన్ చిల్డ్రన్ హోమ్ నుంచి ఇద్దరు బాలికలు అర్ధరాత్రి సమయంలో పరారైన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు ఒక ప్రకటనలో వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో బాలసదన్ హోమ్‌లో ఉంటున్న ఇద్దరు బాలికలు ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయారు. అదృశ్యమైన వారిలో పెద్దపల్లి మండలం పాలితం



గ్రామానికి చెందిన ఉమామహేశ్వరి (15),ఓదెల మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఆకృతి (8) ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో ఉమామహేశ్వరి కేవలం మూడు రోజుల క్రితమే బాలసదన్‌కు వచ్చినట్లు సమాచారం. రాత్రి సమయంలో గదిలో బాలికలు కనిపించకపోవడంతో హాస్టల్ సిబ్బంది ఆందోళనకు గురై వెంటనే హాస్టల్ సూపరింటెండెంట్ వనితకు సమాచారం అందించారు. సిబ్బంది సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా..బాలికలు కాంపౌండ్ గోడ పక్కన కుర్చీలు వేసుకొని,ఆ సహాయంతో గోడెక్కి బయటకు వెళ్లినట్లు స్పష్టమైంది. రెండు బ్యాగులతో సహా వారు గోడ దూకి పరారైన దృశ్యాలు సీసీటీవీ కెమెరాలలో నమోదయ్యాయి. హాస్టల్ సూపరింటెండెంట్ వనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తానాబాద్ పోలీసులు వెంటనే స్పందించారు. సీఐ రంజిత్ రావు,ఎస్ఐ చంద్రకుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు,బాలికల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

# జర్నలిస్టు విద్యాసాగర్ కు జాతీయ వాగ్దేవి పురస్కారం

## - కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చేతుల మీదుగా సత్కారం



పెద్దపల్లి,జూలై 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం రూపునారాయణపేటకు చెందిన జర్నలిస్టు విద్యాసాగర్ వేములు జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకున్నారు. ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ భవన్‌లో జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు వెలుగు సంబరాలు కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అందజేసి ఘనంగా సత్కరించారు. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి నారాయణరెడ్డి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు జాతీయ వాగ్దేవి పురస్కారాలను ప్రదానం చేశారు. జర్నలిజం విభాగంలో విద్యాసాగర్ వేములు ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఢిల్లీ ప్రతినిధి వంగ తిరుపతికి కూడా జాతీయ వాగ్దేవి పురస్కారం అందజేశారు. మాజీ మంత్రి పీతాని సత్యనారాయణ,కాశీ విశ్వనాథరాజులకు వాగ్దేవి జీవిత సాఫల్య పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కే. లక్ష్మణ్, బీద మస్తాన్ రావు,మాగుంట శ్రీనివాసులు రెడ్డి,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వకులభరణం కృష్ణమోహన్ రావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# కోలూర్ రైతు వేదికలో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు

తానూర్, జులై 29(ప్రజా కలం):

మండలంలోని కోలూర్ రైతు వేదికలో బుధవారం సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు,పంటల్లో రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ పద్ధతులను ఎక్కువగా పాటించాలని క్లస్టర్ వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు, రసాయనాల వల్ల భూసారం దెబ్బతింటుందని చెప్పారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధవరావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# ఎడతెరిపి లేని వర్షాలు అతలాకుతలమైన జనజీవనం

## - వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





పెద్దపల్లి,జూలై 29:( (ప్రజాకలం) జిల్లా ప్రతినిధి)

మంగళవారం తెల్లవారుజాము నుంచి బుధవారం వరకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది.సాధారణంగా 6.8 మి.మీ.వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా,ఏకంగా 84 మి.మీ.సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. కమాన్‌పూర్‌లో 141.4 మి.మీ. రామగుండంలో 129.3 మి.మీ.,పాలకుర్తిలో 117.4 మి.మీ.,రామగిరిలో 108 మి.మీ.,అంతర్గాంలో 101.2 మి.మీ.చొప్పున అత్యధిక వర్షపాతం నమోదైంది.జిల్లాలో సీజన్ వర్షపాతం 402.6 మి.మీ.కు చేరగా, సాధారణంతో పోలిస్తే కేవలం 6 శాతం లోటు మాత్రమే ఉందని అధికారులు తెలిపారు.

**జలమయమైన లోతట్టు ప్రాంతాలు..- భోజన్నపేట రోడ్డమ్ వద్ద ఉధృతి**

ఈ కుండపోత వర్షాలకు వాగులు,వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో పలు లోతట్టు ప్రాంతాలు,కాలనీలు జలమయమై ఇళ్లలోకి వరద నీరు చేరింది.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సమాచారం అందుకున్న మున్సిపల్,రెవెన్యూ,పోలీసు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు వెంటనే అప్రమత్తమై సహాయక చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు,కూనారం రైల్వే గేట్ మరమ్మతుల కారణంగా వాహనాల రాకపోకలు భారీగా పెరిగిన పెద్దపల్లి మండలం భోజన్నపేరోడ్డమ్‌పై కాల్వవరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో ద్విచక్ర వాహనాలు,కార్లలో ప్రయాణించే వారు తీవ్ర భయాందోళనకు గురవుతుండగా,ప్రమాదాలు జరగకముందే అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలు సూచించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**రాఘవాపూర్ పాఠశాలల్లో నీటి నిల్వ -విద్యార్థుల భద్రతపై ఆందోళన**

పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని మూడు ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లోకి భారీగా వర్షపు నీరు చేరి బడులు చెరువులను తలపించాయి.నీరు నిలవడంతో పాములు,తేళ్లు వంటి విషపూరిత జీవులు వచ్చే ప్రమాదం పొంచివుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల ఆరోగ్యం,భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే,జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి పాఠశాలల్లోని నీటిని తొలగించాలని,భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు.

**రంగంపల్లిలో వరద ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్**

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి రాజీవ్ రహదారి వద్ద బుధవారం వర్షపు వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వరద పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకుని,ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.రానున్న రెండు రోజుల పాటు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ నివసించవద్దని,అలాంటి కుటుంబాలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు.లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.వర్షాల కారణంగా ఎక్కడైనా నీరు నిల్వ ఉండటం,వరద ముప్పు ఏర్పడటం వంటి పరిస్థితులపై నిరంతరం నిఘా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌కు సూచించారు.

మున్సిపల్ సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.రానున్న ఒకటి రెండు రోజుల్లో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,వాగులు,చెరువులు, కల్వర్టుల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారుఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు పూదరి మహేందర్,తోట ఫణీందర్,అక్కపల్లి క్రాంతి సుజాత,నదీమ్,తూముల లత సుభాష్, మొలుగూరి కమల్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్,జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వార్డు అధికారులు,శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే సన్న బియ్యం అందాలి

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు -అదనపు రెవెన్యూ కలెక్టర్ బి.శ్రీరాములు




పెద్దపల్లి,జూలై 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలో ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం అర్హులైన బీపీఎల్ కుటుంబాలు,విద్యాసంస్థలకు మాత్రమే చేరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ బి.శ్రీరాములు అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1నుంచి అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని తెలిపారు.ఆహార భద్రతా కార్డులోని ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్న బియ్యం,అంత్యోదయ కార్డుకు 35 కిలోలు,అన్నపూర్ణ కార్డుకు 10 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని 14 మండలాల పరిధిలో 410 చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు.బియ్యం పంపిణీలో ఎలాంటి అక్రమాలు, బ్లాక్ మార్కెటింగ్,రీసైక్లింగ్ జరగకుండా నిరంతర తనిఖీలు నిర్వహించాలని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో మొత్తం 2,46,981 రేషన్ కార్డుల ద్వారా 7,17,898 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని, కొత్తగా 30,909 రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మంది లబ్ధిదారులను చేర్చినట్లు తెలిపారు.ఆగస్టు, సెప్టెంబర్,అక్టోబర్ మూడు నెలల కోటా కింద జిల్లాకు 13,645.968 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లాలో ప్రస్తుతం 43 ఫెయిర్ ప్రైస్ షాపుల డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,వాటి భర్తీకి అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రతి రేషన్ కార్డుదారుడి వఖ్జ ప్రక్రియను జూలై 31లోపు శాతం 100 పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 7,16,498 మంది లబ్ధిదారుల్లో 5,89,738 మంది -82.31 శాతం ఇప్పటికే ఈ కేవైసీ పూర్తి చేసుకున్నారని,మిగిలిన వారందరూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలాప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన 7,490 మంది అనుమానిత లబ్ధిదారుల్లో 4,894 మంది ధృవీకరణ పూర్తయిందని,మిగిలిన వారి ధృవీకరణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు జిల్లాలో నమోదైన 62 కేసులపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్,ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన 31 కేసుల్లో 579.80 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని రూ. 25.89 లక్షల విలువైన నిల్వలను సీజ్ చేసినట్లు,ఎల్పీజీకి సంబంధించిన 31 కేసుల్లో 45 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,18,953 అర్హ కుటుంబాలకు ఇప్పటివరకు 4,73,691 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి,రూ.1,403.45 లక్షల సబ్సిడీ అందించినట్లు అధికారులు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్,జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్,జడ్పీ సీఈఓ నరేందర్,జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు

### -మృతుడి కుటుంబానికి పరామర్శ.. ఇందిరమ్మ ఇల్లు, జీవనోపాధికి భరోసా.

### -నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వం చాటిన ఎమ్మెల్యే

### -కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ -ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

(వరంగల్/వర్ధన్నపేట): జులై 29- ప్రజాకలం ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన దండు కుమారస్వామి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రభుత్వం తరఫున అందాల్సిన ప్రతి సంక్షేమ పథకం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. కుమారస్వామి కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేకపోవడం తనను కలచివేసిందని, వారికి ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా మంజూరు చేయిస్తానని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యుల్లో ఒకరికి జీవనోపాధి కల్పించే



దిశగా తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులను అందజేసి అండగా నిలిచారు. ఎమ్మెల్యే హామీలతో కుటుంబ సభ్యుల్లో కొంత ధైర్యం నెలకొనగా, తమ కష్టసమయంలో ఇంటికి వచ్చి పరామర్శించి భరోసా కల్పించిన ఎమ్మెల్యేకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ఎండి అఫ్సర్, మండల అధ్యక్షుడు కోశాల వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, కౌన్సిలర్ పాపారావు, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, జిల్లా నాయకులు కొండేటి మహేందర్, మూడో డివిజన్ అధ్యక్షుడు కొండేటి సుధాకర్, నాయకులు కొండేటి బాలకృష్ణ, ఎర్ర శ్రీకాంత్, అయిత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా మారుతి సాగర్ జన్మదిన వేడుకలు

### భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు - పేదలకు అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ

వేములవాడ ప్రతినిధి జులై 29 (ప్రజాకలం) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-హెచ్ 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలను బుధవారం వేములవాడ పట్టణంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మారుతి సాగర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సమీపంలో పేదలకు అన్నదానం చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మారుతి సాగర్ కృషి ఎనలేనిదని, పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ



పథకాల అమలు, సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో జర్నలిస్టులకు మరింత సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం భాస్కర్ రెడ్డి, మాకాసి కార్తీక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జెన్ జీ మహిళలపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ వ్యాఖ్యలు బాధాకరం

### - జెన్ జి మహిళలను అవమానించడాన్ని తెలంగాణ మహిళా కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది

### - తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

జులై 29 హన్మకొండ:-(ప్రజా కలం ప్రతినిధి)

జంతర్ మంతర్ వద్ద నిరసన చేస్తున్న జెన్ జి ఉద్యమ మహిళలపై మండి బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. అక్కడ ఉన్న మహిళలు చదువుకో లేదు, అన్పడ్, గవార్, మంచి హౌస్ వైఫ్ కూడా కాలేరు, వాళ్ళు గటార్ చాప్ అంటూ ఒక మహిళ, పైగా ప్రజాప్రతినిధి అయి ఉండి ఇంత దిగజారుడు భాష మాట్లాడడం సిగ్గుచేటు



అని అన్నారు. జెన్ జి అమ్మాయిలు తమ హక్కుల కోసం పోరాడుతుంటే పోలీసులు అమానుషంగా లాఠీచార్జ్ చేసి దాడి చేశారు. సిగ్గుమాలిన రీతిలో దండాలతో గాయపరచడానికి ప్రయత్నించారు. అలాంటి దురాగతం జరిగిన తర్వాత కూడా వారిని 'గటార్ చాప్' అని కించపరచడం కంగనా రనౌత్ గారి సంస్కారాన్ని తెలియజేస్తుంది. నీకు కాస్తయినా మానవత్వం ఉందా? అని అడుగుతున్నా ?
అరే కంగనా! నువ్వు పంగా ఎవరితో పెట్టుకున్నావో తెలుసా? పోయి పోయి నువ్వు జెన్ జి మహిళలతో పంగా తీసుకున్నావు. వారితో పెట్టుకున్న కేంద్రంలోని మోడీ సర్కారే తన మంత్రిని కాపాడుకోలేక పోయింది నువ్వు ఏమిటి? నీ స్థాయి ఏమిటి ? ఒక మహిళ గా ఉండి మహిళలపై ఇలా మాట్లాడం సిగ్గనిపిచడం లేదా ? కంగనా రనౌత్ నీకు ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన సంఘటనను మర్చి పోయినట్టు ఉన్నావు. రైతు ఉద్యమ సమయంలో మన అన్నదాతల ఆడబిడ్డల్ని '500 రూపాయలకు అద్దెకు వచ్చిన మహిళలు' అని అవమానిస్తే ఎయిర్‌పోర్ట్‌లో తగిలిన చెంప దెబ్బను మర్చి పోయావా ? మర్చిపోయినట్టు నటిస్తున్నావా!
ఒక పార్లమెంట్ సభ్యురాలిగా ఆమె సంసద్‌లో తన ధర్మాన్ని, బాధ్యతను నిర్వర్తించాలి. లేనిపక్షంలో నైతిక బాధ్యత వహించి పదవికి రాజీనామా చేసి మండి నియోజకవర్గానికి వెళ్లాలని అన్నారు. ఒక ఎంపీగా పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై మాట్లాడకుండా, మహిళలను అవమానించడం కంగనా గారి నిజస్వరూపాన్ని చూపిస్తోంది. వెంటనే జెన్ జి మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. ఇలాంటి అసభ్య భాష మానుకోవాలని, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎవరినీ మేము వదిలిపెట్టము అని ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు.

# వర్షపాతం వివరాలు ఖచ్చితత్వంతో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

### నూతన కలెక్టర్ క్యాంపు కార్యాలయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



నిర్మల్, జులై 29(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా నమోదయ్యే వర్షపాతం వివరాలను ఖచ్చితత్వంతో ఎప్పటికప్పుడు నమోదు చేసి సంబంధిత శాఖలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూగర్భ జలాల కొలతల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షపాతం, భూగర్భ జలాల వివరాల నమోదు విధానాన్ని పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా వివరాలను నమోదు చేయాలని సూచించారు. అనంతరం నిర్మల్ గ్రామీణ మండలం అక్కాపూర్ గ్రామంలోని విద్యుత్ ఉపకేంద్రం ప్రాంగణంలో ఉన్న వర్షపాత మాపక కేంద్రంను తనిఖీ చేశారు. వర్షపాతం కొలత, నమోదుకు అనుసరిస్తున్న విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షపాతం వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు సంబంధిత శాఖలకు వేగంగా చేరవేయాలని ఆదేశించారు. ప్రతి నమోదు శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రఅనంతరం ఎల్లపల్లి సమీపంలోని నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన పనుల వివరాలను తెలుసుకుని, మిగిలిన పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో సీపీవో గంగారెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్,ఆర్అండ్ బి ఈఈ సుభాష్, హైడ్రో జియాలజిస్ట్ వంశీకృష్ణ,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాలను చేరుకోవాలి

### జలసిరి ఫామ్ పాండ్ ల నిర్మాణంలో వేగం పెంచాలి

### అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్, జులై 29(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వన మహోత్సవం, జలసిరి ఫామ్ పాండ్ ల నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారిగా నిర్దేశించిన లక్ష్యాలు, శాఖల వారిగా నాటే మొక్కలు, ఇతర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలసిరి ఫామ్ పాండ్ ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల వారిగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఫామ్ పాండ్ ల నిర్మాణ వివరాలు సమీక్షించారు. మొత్తం బోర్వేల్ రీచార్జ్ నిర్మాణాల ప్రగతి తెలుసుకున్నారు. గడువులోగా ఈ నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూగర్భ జలాల సంరక్షణకు ఫామ్ పాండ్ లు దోహదం చేస్తాయని వివరించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షించారు. నిజమైన అర్హుల పేర్లు ఎల్3 జాబితాలో ఉన్నట్లయితే అధికారులు ధృవీకరించి, వారికి ఇందిరమ్మ ఇళు అందేలా చర్యలు చేపట్టాలని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల అనుమతులకు సంబంధించి క్షేత్ర స్థాయి ధృవీకరణ, గెజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణ, డెస్క్ ధ్రువీకరణ ప్రక్రియలు పారదర్శకంగా



చేపట్టి అర్హులకు ఇండ్లు అందేలా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వాగుల సమీపంలోకి పశు కాపరులు, మత్స్యకారులు, ఇతరులెవరూ వెళ్లకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ ఖో- ఖో పోటీల్లో ఏకశిల కు ప్రథమస్థానం

**- తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన ఏకైక జట్టు**
**- క్రీడా పోటీలో సత్తా చాటిన బాలికలు**




జులై 29 ఐనవోలు : (ప్రజాకలం ప్రతినిధి)
తెలంగాణ, ఆంధ్ర సీబీఎస్ఈ క్లస్టర్-7 ఖో-ఖో ఛాంపియన్‌షిప్ బాలికల విభాగంలో ఐనవోలు మండలం పున్నేలుకు చెందిన ఏకశిల హై స్కూల్ బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా విజేతలను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి షీల్డు లు అందించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగానే ఎప్పటికప్పుడూ ఉన్నత స్థాయి వసతులను కల్పిస్తున్నామన్నారు. ఈ విజయంతో జట్టు జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు అర్హత సాధించి పాఠశాలకు ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చిందన్నారు. విద్యార్థులు పోటీల్లో గెలుపొందేలా కృషి చేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.డి. బాబా,వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.నర్సయ్య, నరేష్, రవీందర్, రజినీకర్, సుభాష్, రాజేష్, రజిత, రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తోటి గోపాలమిత్రల అండగా నిలిచిన సహచరులు

**- మృతురాలి కుటుంబానికి రూ.28 వేల ఆర్థిక సాయం**
**- 24 మంది గోపాలమిత్రలు మానవత్వం చాటిన ఉదారత**



జులై 29 ప్రజాకలం ప్రతి నిధి: (వరంగల్ /వర్ధన్నపేట) పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామానికి చెందిన గోపాలమిత్ర రాగిరి సమ్మయ్య భార్య రాగిరి అనిత ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న తోటి గోపాలమిత్రలు వారి కుటుంబానికి అండగా నిలిచారు. సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి, చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్థిక సహాయం అందజేశారు.వరంగల్ ఏరియా గోపాలమిత్రల సూపర్వైజర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన పరిధిలోని 24 మంది గోపాలమిత్రలు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.28,000లను సమ్మయ్య కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలవడం గోపాలమిత్రల ఐక్యతకు నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రమేష్, జి. రాజు, వి. రాజు, ఎం. సంపత్, సీహెచ్. నాగేష్, ఎస్. గోపాల్, జి. రాజేష్, ఎన్. భిక్షపతి, బి. మధు తదితర గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# ముచ్చింతల జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 29 :స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం సి.సి.కుంట మండలం ముచ్చింతల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు.



అక్కడ కొనసాగుతున్న హరిత హారం కార్యక్రమంలో భాగం గా గుంతల తవ్వకం, మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయడంలో విశేష కృషి చేసిన బూత్ లెవల్ అధికారులను ఈ సందర్భంగా ఆయన అభినందించి సన్మానించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యా ప్రగతి, అభ్యాస అనుభవాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించాలని, క్రమశిక్షణతో వ్యవహరించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు.

# ఎస్ఐఆర్ లైనంత త్వరగా సమర్పించాలి

**- ఎన్నికల నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ**

మహబూబ్ నగర్ ప్రజా కులం ప్రతినిధి జులై 29 :జడ్చర్ల శాసనసభ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పనులు 94.35 శాతం పూర్తయ్యాయని రెవెన్యూ అదనపు కలెక్టర్, జడ్చర్ల శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ తెలిపారు. బుధవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రజలు తమ ఎన్యూమరేషన్ ఫారాలను చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా సమర్పించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన కల్పించాలని ఈఆర్ఓ కోరారు. గడువు సమీపించే సమయంలో పోర్టల్, మొబైల్ యాప్‌లపై అధిక రద్దీ ఏర్పడి ఫారాల సమర్పణలో జాప్యం ఏర్పడే అవకాశం ఉన్నందున ముందుగానే ఫారాలను సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్చర్ల, మిడ్జిల్, రాజాపూర్, బాలానగర్, ఊర్కొండ మండలాల తహసీల్దార్లు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్, అదనపు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, అలాగే జడ్చర్ల శాసనసభ నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ పాల్గొన్నారు.



# కుబీర్ మండల విద్యాశాఖ అక్రమార్కులకు అడ్డా

**- ఛాత్రా యువ సంఘర్ష్ సమితి ఆరోపణ - ఎంఈఓ విజయ్ కుమార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని శీతల్కర్ అరవింద్ డిమాండ్**

నిర్మల్, జులై 29 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి):
కుబీర్ మండల విద్యాశాఖ అక్రమాలకు అడ్డాగా మారిందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోందని ఛాత్రా యువ సంఘర్ష్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్ తీవ్రంగా ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కుబీర్ ఎంఈఓ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**అక్రమ డిప్యూటేషన్లు.. ముడుపుల పర్వం!**

కుప్టి ప్రాథమికోన్నత పాఠశాలకు 2024లో కవిత అనే ఉపాధ్యాయురాలు బదిలీపై వచ్చారని, అయితే ఆమె నేటి (2026 జులై 29) వరకు ఒక్క రోజు కూడా పాఠశాలకు హాజరు కాకుండానే ప్రతి నెలా జీతం పొందుతున్నారని అరవింద్ విమర్శించారు. విద్యా సంవత్సరం ముగిసే సమయంలో (ఫిబ్రవరిలో) తేదీ లేని ఆర్డర్‌తో జిల్లా విద్యాశాఖాధికారి సంతకంతో డిప్యూటేషన్ సృష్టించడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు బదిలీ అయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వ జీవో (తేదీ: 23-01-2026) ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తీసుకోవాలని ఉన్నప్పటికీ, అధికారులు నిబంధనలను తుంగలో తొక్కారని మండిపడ్డారు.

**తగ్గిన విద్యార్థుల సంఖ్య:** అక్రమ డిప్యూటేషన్ల వల్ల కుప్టి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 56 నుండి 35కు పడిపోయిందని అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. 6, 7 తరగతులకు ఒక స్కూల్ అసిస్టెంట్ ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ, సదరు ఉ




పాధ్యాయురాలిని నియోజకవర్గం దాటించి భైంసా మండల విద్యా పరిధిలోని పాఠశాలకు డిప్యూటేషన్ పేరిట పంపించారని పేర్కొన్నారు. అడ్జస్ట్మెంట్ పేరిట వేరే టీచర్‌ను పంపినా అది ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేశారు.

**చర్యలు తీసుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష:**

పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల చదువులతో చెలగాటమాడుతున్న కుబీర్ మండల విద్యాశాఖాధికారి విజయ్ కుమార్‌పై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంఈఓపై జిల్లా విద్యాశాఖాధికారి చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని శీతల్కర్ అరవింద్ హెచ్చరించారు.

# ఉపాధ్యాయులు సమర్ధ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జూలై 29 :
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు సమర్ధవంతమైన బోధనా పద్ధతులను అవలంబించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.బుధవారం దేవరకద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో నిర్వహించిన మండల స్థాయి సమగ్ర సేవా-అంతర్గత ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడిన ఆయన, విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలు పెంపొందించేలా బోధన సాగించాలని, నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అనంతరం దేవరకద్ర మండల పరిషత్ కార్యాలయంలో జలసిరి, వీబీజీ-రామ్-జీ తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులు, ఫైనాన్స్ అసిస్టెంట్లు (ఎఫ్ఏలు), ఎగ్జిక్యూటివ్ కమిటీల సభ్యులతో సమీక్ష నిర్వహించారు.మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల




పురోగతి, లక్ష్యాల సాధన, నాణ్యతా ప్రమాణాలు, పెండింగ్ అంశాలను సమీక్షించిన ఆయన, పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించడంతో పాటు రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు.సమావేశంలో ఎం.పి.డి ఓ, ఎం.పి ఓ, ఏ.పి.ఎం, పంచాయతీ కార్యదర్శులు, ఫైనాన్స్ అసిస్టెంట్లు, ఎగ్జిక్యూటివ్ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాకు ఘన స్వాగతం

**- పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**
**- ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన లెఫ్టినెంట్ గవర్నర్**

ఖమ్మం, జూలై 29(ప్రజా కలం న్యూస్ )
జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేశారు. జిల్లా పర్యటన సందర్భంగా ఎన్ఎస్పీ అతిథి గృహానికి చేరుకున్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఘనంగా స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన కలెక్టర్, అధికారుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్ఎస్‌పీ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో పాటు పలువురు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా వివరించారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల విస్తరణ, గ్రామీణ, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం తదితర అంశాలపై వివరించారు.అదేవిధంగా జిల్లా భౌగోళిక స్వరూపం, సహజ వనరులు, సాంస్కృతిక వారసత్వం, పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ వివరించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.
ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, జిల్లా ప్రజల ఆతిథ్యానికి అభినందనలు తెలియజేసిన అనంతరం తన తదుపరి పర్యటన కార్యక్రమాలకు హైదరాబాదు బయలుదేరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంలో గురుపూజోత్సవ ప్రాముఖ్యత చాలా విలువైంది

**- బిజెపి ఎండోమెంట్ జిల్లా కో కన్వీనర్ అల్వాల శ్రీధర్**

మరిపెడ ప్రజా కలం న్యూస్ జూలై 29
గురుపూజ దినోత్సవాన్ని మరిపెడ మండల కేంద్రంలో బీజేపీ ఎండోమెంట్ జిల్లా కో - కన్వీనర్ ఆలవాల శ్రీధర్, జాయింట్ కన్వీనర్ గగ్రేపల్లి నగేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాము అన్నారు బుధవారం వివిధ గ్రామాల్లోని అర్చకులను స్థానికుల తో కలిసి సన్మానించామన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మంలో గురు ప్రాముఖ్యత ఎంతో విలువైందని తెలిపారు. సమాజానికి ఆధ్యాత్మిక శాంతి మార్గం చూపిస్తూ మార్గదర్శులు గా నిలుస్తున్నారని తెలిపారు. గురువు లోకానికి జ్ఞానం అందించే మహనీయులన్నారు. భవిష్యత్ తరాలు సైతం గురువులను పూజించే సంస్కృతి పరంపర కొనసాగించాలన్నారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల అర్చకులకు ఘన సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గుండెపూడి లక్ష్మీనరసింహ సమేత అభయ రామచంద్ర ఆలయ అర్చకులు సముద్రాల లక్ష్మణా చార్యులు, మరిపెడ



గ్రామ శివాలయం అర్చకులు పాకాల రఘు రామ్ శర్మ, మాకుల దేవస్థాన అర్చకులు నల్లానిచక్రవర్తుల లక్ష్మీ నరసింహ చార్యులు మరిపెడ పట్టణ రామాలయ అర్చకులు, సుదర్శన్ భట్టర్ చార్యులు తదితరులు పాల్గొన్నారు

# వర్షం... హర్షం

**- వెల్గటూర్ లో నిండిన చెరువులు, కుంటలు**
**- కాజ్ వేల పై నుంచి ప్రవహించిన వరద నీరు**
**- రాంనూర్ లో ఇంట్లో కి చేరిన వరద నీరు**

వెల్గటూర్,జులై 29, ప్రజాకలం ప్రతినిధి : జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలో మంగళవారం రాత్రి నుండి ఎడతేరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండాయి. మండలంలోని పలు చోట్ల రహదారుల పై వరద నీరు ప్రవహించగా ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎల్ నినో ప్రభావంతో ఈ సంవత్సరం వర్షాలు కురిసే పరిస్థితి లేదని ప్రభుత్వం, అధికారులు ప్రకటనలు విడుదల



చేయడం తో ఆందోళన లో ఉన్న రైతులకు రాత్రి నుండి కురుస్తున్న వర్షంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.. రాత్రిపూట కురిసిన వర్షానికి మండలంలోని జగదేవ్ పేట గ్రామంలో గల జంగల్ నాల ప్రాజెక్టు లోకి బారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు పూర్తిగా నిండి మత్తటి దునుకుతుంది. మండలంలోని చాలా చెరువులు వరద నీటితో నిండు కుండల్లాగా మారాయి. ,వెల్గటూర్ మండలంలోని రాంనూర్ గ్రామం లోతట్టు ప్రాంతంలో ఉండటంతో అక్కడ ఒకరి ఇంట్లోకి వరద నీరు భారీగా చేరింది. మండలంలోని జగదేవ్ పేట కొండాపూర్ గ్రామాల మధ్యగల కాజ్ వే పైనుండి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారింది. కాగా వెల్గటూర్ మండలంలో 18 సెంటి మీ టర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# పర్వతగిరి కస్తూర్బా కాలేజీలో బాల్యవివాహాలపై అవగాహన



(వరంగల్/పర్వతగిరి) జూలై 29, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కాలేజీలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థినులకు పర్వతగిరి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. కాలేజీ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్సై మనోహర్ రావు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న మానసిక, శారీరక ఇబ్బందులను వివరించారు. నాటి సతీసహగమనం లాంటి దురాచారాలను రాజా రామ్మోహన్ రాయ్ ఎలా ఎదిరించారో గుర్తుచేస్తూ, నేటి తరం బాల్యవివాహాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అవగాహన లేని పెళ్లిళ్ల వల్ల విడాకులు,అత్తవారింటి వేధింపులు పెరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు. అనంతరం బాల్యవివాహాలను ఏకాభిప్రాయంతో వ్యతిరేకిస్తామని విద్యార్థినులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సదస్సులో ఏ యస్ఐ మనోహర్ రావు తో పాటు కానిస్టేబుల్ చంద్రశేఖర్, అనన్య, హోంగార్డు ఆశీర్వాదం, అధ్యాపకులు, విద్యార్థినులు సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం

**- టీడబ్ల్యూఎంఎఫ్ జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి**

పాలేరు జులై 29(ప్రజా కలం న్యూస్ )
తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం (టీడబ్ల్యూఎంఎఫ్) పార్టీలకు అతీతంగా పనిచేస్తూ వారి హక్కుల సాధనకు కృషి చేస్తుందని ఫోరం ఖమ్మం జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి తెలిపారు.గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో వార్డు సభ్యులను తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గ్రామాల్లో ఏర్పాటు చేసే



అభివృద్ధి శిలాఫలకాలపై వార్డు సభ్యుల పేర్లను కూడా పొందుపరచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి వార్డు సభ్యునికి నెలకు రూ.3,000 గౌరవ వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూఎంఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి టీడబ్ల్యూఎంఎఫ్ ఖమ్మం జిల్లా ఇంచార్జీ బాధ్యతలు అప్పగించిన ఫోరం వ్యవస్థాపకులు నాగబెల్లి జ్యోతి కి, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ గుండా ఉపేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఫోరం కమిటీలను పూర్తి చేసి, గ్రామ పంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్రను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.

# 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 29 : జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.ఆసుపత్రి ఆవరణలో ఉన్న జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ కార్యాలయాన్ని సందర్శించారు.కార్యాలయాన్ని అనువైన వేరే భవనం లోకి షిఫ్టింగ్ పై కలెక్టర్ చర్చించారు. .ప్రభుత్వ ఆదేశాల ననుసరించి సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు డాకర్ల,విద్యార్థుల, రోగుల పార్కింగ్ కు,పక్కన గార్డెనింగ్,మెయిన్ రోడ్డు నుండి అప్రోచ్ రోడ్డు తదితర పెండింగ్ పనులు పూర్తి చేసి రెండు నెలల్లో ఆసుపత్రి ప్రారంభం కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా.రంగా అజ్మీరా,తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల సంస్థ డి.ఈ.ఈ వేణుగోపాల్, తదితరులు ఉన్నారు



## మహిళా సంఘాల సభ్యులకు కేవైసీ తప్పనిసరి: వీవోఏ కే.ముత్యం



తానూర్, జులై 29(ప్రజా కలం):
కోలూర్ గ్రామంలోని చిన్న పిల్లలకు రేషన్ డీలర్ వద్ద కేవైసీ ప్రక్రియ పూర్తి చేయించాలని ఐకేపీ వీవోఏ కే.ముత్యం తెలిపారు, అలాగే గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు కూడా తప్పనిసరిగా కేవైసీ చేయించుకోవాలని సూచించారు. మహిళా సభ్యులు తమ మొబైల్ నంబర్‌తో లింక్ అయిన ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ ఒరిజినల్ కాపీలతో స్థానిక గ్రామ పంచాయతీకి వచ్చి కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు,ఇది చాలా ముఖ్యమైన ప్రక్రియ అని, సభ్యులందరూ బాధ్యతగా హాజరై కేవైసీ చేసుకోవాలని స్పష్టం చేశారు.

## అబ్దుల్ ఖాదర్ కు ఘన నివాళి

**- సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్**



మరిపెడ ప్రజా కలం న్యూస్ జూలై 29 రిటైర్డ్ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాదర్ కి సిపిఎం మండల ప్రతినిధి బృందం ఘన నివాళులు అర్పించడం జరిగిందని సిపిఐ ఎం మండల కార్యదర్శి గుండాగాని మధుసూదన్ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్ ఖాదర్ ఈ రోజున మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అన్నారు 2006న అబ్బాయిపాలెం ప్రాథమిక పాఠశాలలో, పదవి విరమణ పొందారు అన్నారు అదేవిధంగా ఆయనకు ఇద్దరు కుమారులు, ఉన్నారు పెద్ద కుమారుడు అబ్దుల్ అజీజ్ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు, ప్రస్తుతం ఈయన డోర్నకల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు, అని గుర్తు చేశారు చిన్న కుమారుడు అబ్దుల్ రషీద్, భారత కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు, అదే విధంగా ఖాదర్ కి ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు, ఖాదర్ ఉపాధ్యాయ వృత్తిలో అనేక మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యను బోధించి ఎంతో మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దారని కొనియాడారు అతడు ఉపాధ్యాయుడుగా ఉన్నప్పుడు ఎంతో శ్రద్ధతో పాఠశాలకు వెళ్లేవారని అదేవిధంగా బాధ్యతతో ఉపాధ్యాయ వృత్తిని చేశారని గుర్తు చేశారు అలాంటి వ్యక్తి ఈరోజు మనతో లేకపోవడం వారి కుటుంబానికే కాక సమాజాన్ని కూడా ఎంతో తీరని లోటు అన్నారు
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న కందాల రమేష్ తాటికొండ అనంత చారి, వే టు న్యూస్ విలేకర్ సత్తార్ భాష వీరారం శాఖ సత్యం, దొంతు మమత తదితరులు పాల్గొన్నారు

## తాడిచర్ల బ్లాక్ 1లో నిలిచిన పోయిన బొగ్గు ఉత్పత్తి

మల్హర్, జూలై 29 ప్రజాకలం ప్రతినిధి... గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా



కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల జెన్కో ఓపెన్ కాస్ట్-1 గనిలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. మైన్ పరిధిలోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ వర్షాల వల్ల దాదాపు 18 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తితో పాటు, 2 లక్షల 40 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ (ఓవర్ బర్డెన్) తొలగింపు పనులకు ఆటంకం కలిగిందని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కేఎస్ఎన్ మూర్తి మరియు మైన్ మేనేజర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం గనిలో చేరిన నీటిని భారీ మోటార్ల ద్వారా బయటకు పంపుతున్నామని, వర్షం తగ్గిన వెంటనే పనులను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని వారు పేర్కొన్నారు.

## జానపద కళాకారుల సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా మాచర్ల మల్లేష్, ప్రదాన కార్యదర్శి గా కామ బాపు నియామకం**

మల్హర్, జూలై 29 ప్రజాకలం ప్రతినిధి శ్రీ సీతారామ జానపద సకల కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొలసాని దేవేందర్ రావు, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మల్హర్ రావు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మాచర్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా కామ బాపు, కోశాధికారిగా బియ్యని రాములు, ప్రచార కార్యదర్శిగా ఎడ్ల నారాయణ, ముఖ్య సలహాదారుగా పైడాకుల లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పొలసాని దేవేందర్ రావు మాట్లాడుతూ.. అర్హులైన జానపద కళాకారులందరినీ ప్రభుత్వం వెంటనే గుర్తించాలని కోరారు. కళాకారులందరికీ ఐడెంటిటీ కార్డులు మరియు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందించి కళాకారులను ప్రోత్సాహించి ముందుకు నడిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ జానపద సకల కళాకారుల సంఘం జిల్లా సభ్యులు, స్థానిక కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ నియోజకవర్గ ఇన్చార్జ్ రాయల రాము

తల్లాడ జులై 29 ప్రజా కలం న్యూస్ తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం స్థానిక సాయిబాబా దేవాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ బిఎల్ఎ ఇంచార్జ్ రాయల్ రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి రోగులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని కమిటీ నిర్వాహకులను అభినందించారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల నరసింహా రావు, ఎస్ వి రెడ్డి, వనిగండ్ల శ్రీనివాసరావు, సాధం లక్ష్మణరావు, జి సత్యనారాయణ, అన్నెం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మల్హర్ లో భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం

**- పొంగిపొర్లుతున్న ఆరెవాగు, మానేరు.. విద్యుత్ స్తంభంపై కూలిన చెట్టు.. తృటిలో తప్పిన ముప్పు...**



మల్హర్, జూలై 29 ప్రజాకలం ప్రతినిధి : మండలంలో మంగళవారం అర్ధరాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. మండల వ్యాప్తంగా తాడిచర్ల, కొయ్యూరు, వల్లెంకుంట, రుద్రారం, పెద్దతూండ్ల, మల్లారం తదితర గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. నిరంతర వానలతో మండల పరిధిలోని ఆరెవాగు, తీగలవాగు, బొగ్గులవాగు, మానేరు నది వరద నీటితో ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్నాయి.

**రవాణా, విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం**

భారీ వరద ఉధృతికి మండల కేంద్రమైన తాడిచర్ల ఓసిపి కన్వేయర్ రహదారి పూర్తిగా తెగిపోయింది. దీంతో ఆ మార్గంలో రవాణా సౌకర్యం పూర్తిగా నిలిచిపోయింది. తాడిచర్ల గ్రామంలోని వేంనంపల్లిలో ఒక భారీ చింతచెట్టు ఈదురు గాలికి విరిగి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభంపై కూలిపోయింది. విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగిపడినప్పటికీ, తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో తాడిచర్ల ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచి పోయింది.

**ఎల్నినో కరువు తీరింది... రైతన్నల్లో ఆనందం:**

గత కొన్ని రోజులుగా ఎల్నినో ప్రభావం వల్ల వర్షాలు కురవక తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్నాయి. ఎండిపోతున్న పంటలకు ఈ వర్షం ప్రాణపోతగా మారింది. కరవు కాలంలో కురిసిన ఈ భారీ వర్షం రైతులకు తీవ్ర ఊరట కలిగించడంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నం కానున్నారు. ఈ వర్షం వల్ల చెరువులు, కుంటలు జలమయం కావడంతో మండల వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి పోటీలు



ఖమ్మం జులై 29(ప్రజా కలం న్యూస్ )
భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు జిల్లాస్థాయిలో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ అనే అంశం మీద 8 రకాల పోటీలు స్వర్ణ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువజన మరియు క్రీడా అధికారి సునీల్ రెడ్డి, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వికసిత్ భారత్ సాధించడానికి యువత పాత్ర చాలా ముఖ్యమని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో జిల్లా నుంచి వచ్చిన యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్ బి ఐ టి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ గారు జ్యోతి ప్రజ్వలన చేసి మాదకద్రవ్యాలకు లోబడి యువత చెడు మార్గం వైపు వెళ్తున్నారని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతలో అవగాహన బాగా వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కవిత్వము, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఉపన్యాస పోటీలు, గ్రూపు డాన్స్, గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిలిం లేదా రీల్, స్కిట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన యువతకు బహుమతులు అందజేశారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారు పెయింటింగ్- సిహెచ్ లక్ష్మీప్రసన్న, షార్ట్ ఫిలిం/రీల్స్ - ఇ స్వేజన్, కవిత రచన- జి అక్షయ, స్లోగన్ రైటింగ్- ఎ అనన్య, ఉపన్యాస పోటీలు- బి రమ్యశ్రీ, నాటకం - ఎం గోపిక అండ్ టీం, గ్రూప్ డాన్స్-సిహెచ్ తేజశ్రీ అండ్ టీం , గ్రూప్ సాంగ్- అలెక్స్ అండ్ టీం. ఈ జిల్లా స్థాయి పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డిపార్ట్మెంట్కు చెందిన జిల్లా అధికారి విజయరామ్ కుమార్ , ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి శ్రీనివాస రావు , మేరా యువ భారత్ అకౌంట్స్ అధికారి కమరతపు భాను చందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకుగాను స్వర్ణభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యాజమాన్యానికి , న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన వారందరికీ మేరా యువ భారత్ ధన్యవాదాలు తెలియజేశారు.

## అసంఘటిత రంగ కార్మికుల కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం..



తల్లాడ, జులై 29 (ప్రజా కలం న్యూస్):
తల్లాడ మండలంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల కోసం ఏఐటీయూసీ రాజీ లేని పోరాటం చేస్తుందని రాబోయే రోజుల్లో కార్మికుల హక్కుల కోసం కనీస వేతనం 26000 దక్కేవరకు పోరాటం చేస్తుందని మంకెన కృష్ణ అన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ గుమస్తాలకు ప్రతినెల జీతాలు అందాలని వారి జీతాలు కనీస వేతనం 26,000 చేయాలని ఆటో కార్మికులపై ఆర్టీవో అధికారులు, పోలీస్ అధికారులు చలనాలు పేరుతో ఇబ్బంది చేయకూడదని మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేదం అమలు చేయాలని ఆశ అంగన్వాడి గ్రామదీపిక తదితర శ్రామిక మహిళా సంఘాలకు కనీస వేతనం అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికులకు బెనిఫిట్ అప్లై చేసిన తర్వాత త్వరగా బెనిఫిట్స్ అందాలని ప్రభుత్వ అధికారులు వీటిపై కార్మికులకు లబ్ధి చేకూరే విధంగా మీ సహకారం కూడా అందించాలని కోరుతూ త్వరలో తల్లాడ మండలంలో అన్ని రంగాల కార్మికుల కోసం ఏఐటియుసి పోరాటం చేస్తుందని మంకెన కృష్ణ అన్నారు. ఉపాది ఆమె కూలీలకు వారం వారం డబ్బులు పడే విధంగా అధికారులు చూడాలని ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము. లేనిపక్షంలో లేని పక్షంలో ఏపీవో ఆఫీస్,వి ఎంపీడీవో ఆఫీస్ ముందు త్వరలో ధర్నా చేస్తామని మంకెన కృష్ణ అన్నార. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈలప్రోలు తిరుపతిరావు, భవన్ నిర్మాణ కార్మికులు మొకరం రాజేష్, బీరెల్లి రవి, రేగళ్ల వెంకటేశ్వర్లు, జక్కుల వెంకన్న, గుడిపల్లి గోపికృష్ణ పాల్గొన్నారు.

## భద్రాచలంలో భక్తి పారవశ్యం..

### ఘనంగా “ధమ్మక సేవా యాత్ర”

**వేలాదిగా తరలివచ్చిన గిరిజన భక్తులు.. వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం**

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, జూలై 29:
ఆషాఢ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో నిర్వహించిన “ధమ్మక సేవా యాత్ర” భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. భద్రాచలం సర్పంచ్ శ్రీ పూనం కృష్ణ దొర ఆధ్వర్యంలో పరిసర గ్రామాల నుంచి వేలాది మంది గిరిజన భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. సంప్రదాయ డప్పు వాయిద్యాలు, కోలాటాలు, గిరిజన సాంస్కృతిక నృత్యాలు, శ్రీరామ నామస్మరణలతో గూడెం నుంచి ఆలయం వరకు నిర్వహించిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. “జై శ్రీరామ్” నినాదాలతో భద్రాచలం క్షేత్రం భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది.
అనంతరం ఆలయ వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ దివ్య కళ్యాణాన్ని వేలాది మంది భక్తులు భక్తి పారవశ్యంతో తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈవో) దామోదరరావు, ఏఈఓ శ్రవణ్ కుమార్, సీనియర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, కత్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా పర్యవేక్షించారు. కళ్యాణం అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు క్రమశిక్షణతో ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ముర్ల రమేష్, కురస రవి, ఈసాల కృష్ణయ్య, పాయం రవి వర్మతో పాటు ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర మాట్లాడుతూ, గిరిజన సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం, భద్రాచల శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రతి కుటుంబానికి అందేలా ఇలాంటి సేవా యాత్రలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన ఆలయ ఈవో దామోదరరావును భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర పూలదండలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఆలయ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన**

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**




నిర్మల్ జూలై 29 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, బుదువారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
కుటుంబ వివాదాల పరిష్కారంలో ‘షీ టీం’ పాత్ర:
ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.
పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష: ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్సకు ఎన్నికైన ఉదయ్ నాగరాజుకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సత్కారం

**మన తెలంగాణ బిడ్డ కావడం పట్ల హర్షం**

**భారత్-యూకే సంబంధాల బలోపేతంలో ఆయన సేవలు కీలకమని ప్రశంస**

ఖమ్మం జులై 29(ప్రజా కలం న్యూస్ ) మన తెలంగాణ లోని కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయుడు, తొలిసారిగా బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్సకు ఎన్నికైన ఉదయ్ నాగరాజుకు న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, తెలంగాణకు చెందిన పలువురు ఎంపీలతో కలిసి హాజరై.. శాలువతో సత్కరించారు. యూకే లో స్థానిక రాజకీయాల్లో క్షేత్రస్థాయి నుంచి ఎదిగి హౌస్ ఆఫ్ లార్డ్స సభ్యుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని కొనియాడారు. భారత్--యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య వివిధ రంగాల్లో సంబంధాల బలోపేతానికి ఉదయ్ నాగరాజు కృషి చేశారని, భవిష్యత్ లో మరింత సహకారం అందాలని ఆకాంక్షించారు.

## సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు బిజెపి నాయకులు సన్మానం



తల్లాడ, జులై 29 (ప్రజా కలం న్యూస్):
సర్ మండల ప్రవాస్ అభియాన్ లో భాగంగా సత్తుపల్లి అసెంబ్లీ, తల్లాడ మండలంలోని నారాయణపురం కొడవటిమెట్ట పలు గ్రామాల్లో , పాలేరు అసెంబ్లీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నున్న రవికుమార్ గారి పర్యటన, 19 బూతు మాజీ ఎంపీటీసీ చల్లా తిరుమలాదేవి, వేము అశోక్ 20, 22 బూత్ పెరిక కిరణ్ ఇంటి వద్ద రాయల విజయలక్ష్మి షేక్ శైలజ కలిసి సర్ ఈ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించినందుకు వారికి శాలువాతో సత్కరించడశీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని సమర్ధ వంతంగా నిర్వహించిన అభినందించడం జరిగినది. తల్లాడ హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ముత్యాలమ్మ తల్లి గుడి దర్శనం చేసుకోవడం జరిగింది. బిజెపి కార్యకర్తలు ఇంటిదగ్గర పార్టీ విధివిధానాల గురించి చర్చించడం జరిగింది. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ పెరిక స్వర్ణలతని శాలువాతో సత్కరించడం జరిగింది, గోశాల నిర్వాహకులు కొత్త సత్యనారాయణ రెడ్డిని శాలువాతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లానాగులు , ప్రధాన కార్యదర్శులు రాయల్ రమేష్,పెరిక కిరణ్, మండల ట్రెజరీ యద్దనపూడి శ్రీనివాసరావు, మండల కిసాన్ మోర్చా చోడ నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వేమో అశోక్,నరసింహారావుమరియు , మహిళ మోర్చా నాయకురాలు నన్నపనేని శారద మరసకట్ల బాబురావు, తలపురెడ్డి బసిరెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

## అడవులను కాపాడితే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణం..

**తల్లాడ అటవీ శాఖ రేంజర్ ఉమా..**

తల్లాడ, జులై 29 (ప్రజా కలం న్యూస్): అడవుల్లో పులులు, ఇతర వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణ సమతుల్యతకు అడవులు ఎంతో కీలకమని తల్లాడ అటవీశాఖ రేంజర్ ఉమా సూచించారు. బుధవారం అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా తల్లాడ పట్టణంలో అవగాహన ర్యాలీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులులు అడవుల ఆరోగ్యానికి సూచికలుగా నిలుస్తాయని, అడవులను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చునని సూచించారు. పులులను కాపాడుకుందాం.. అడవులను రక్షిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ బాలాజీ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కవిత, కిషోర్ కుమార్, స్వాతి, లావణ్య, అరుణ, శ్రీకాంత్, బీమా, హరికృష్ణ, ఆజామ్ అలీ, వీరభద్రం, పాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## 108 లీటర్ల పాలతో సాయిబాబాకు అభిషేకం.. వైభవంగా పల్లకి సేవలిమ

మల్కాజిగిరి జూలై 29 (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి విష్ణుపురి కాలనీలోని ద్వారకామాయి ఆలయంలో గురుపౌర్ణమి మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ షిర్డీ సాయిబాబాకు ఆలయ ట్రస్ట్ సభ్యులు 108 లీటర్ల పాలతో శోభాయమానంగా పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అర్చన పూజలు చేపట్టారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం వేళ బాబావారి పల్లకి సేవను పురవీధుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాలనీవాసులు, సాయిభక్తులు విశేష సంఖ్యలో పాల్గొని బాబావారి దర్శనం చేసుకున్నారు



## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి

### - పౌర్ణమి సందర్భంగా బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నార్సింగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ లక్ష్మీశ్రీ కుటుంబ సభ్యులు

రాజేంద్రనగర్ జూలై 29,(ప్రజా కలం)

రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని నార్సింగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ లక్ష్మీశ్రీ అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సాయిబాబా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నార్సింగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ లక్ష్మీశ్రీ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పలువురు కళాకారులు మరియు భక్తులు కూడా పాల్గొని బాబా ఆశీస్సులు పొందారు.



గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలు భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించగా, పాల్గొన్న వారందరూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరికీ అంతా మంచి జరగాలని రానున్న విపత్తుల నుంచి ప్రజలను కాపాడాలని ఆ భగవంతున్ని ప్రార్థించానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు 2న మహేశ్వరానికి నీలం మధు ముదిరాజ్ రాక

### శ్రీ మహంకాళీ అమ్మవారి బోనాల ఉత్సవాలకు నీలం మధు ముదిరాజ్ కు ఆహ్వానం పలికిన ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్

### మహేశ్వరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్దగూటి ఎట్టయ్య

మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

ఈనెల 2వ తేదీన ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల



కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మహంకాళీ అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు ముదిరాజ్ ని మహేశ్వరం ముదిరాజ్ సంఘం ,మహేశ్వరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. ఆదివారం నాడు బోనాల ఉత్సవాలు మహేశ్వరంలో అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మహేశ్వరం ముదిరాజ్ సంఘం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్ద గూటి ఎట్టయ్య,కాకి పరమేష్ , గద్దగూటి మహేందర్, జగన్, మల్లేష్, రాకేష్, యాదగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా హౌసింగ్ బోర్డు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో వైభవంగా ప్రత్యేక పూజలు

గజ్వేల్:29 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు ఆవరణలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు పాల్గొని శ్రీ షిరిడి సాయిబాబా వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మన జీవితంలో గురువు స్థానం అత్యున్నతమైనదని,అజ్ఞానమనే చీకట్లను తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే మహనీయులు గురువులని పేర్కొన్నారు. శ్రీ షిరిడి సాయిబాబా చూపిన సత్యం,ధర్మం,దయ, సమానత్వం అనే మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని, “సబ్ కా మాలిక్ ఏక్” అనే సాయిబాబా సందేశం నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,శ్రీ షిరిడి సాయిబాబా దివ్య ఆశీస్సులు మున్సిపాలిటీ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.



## డబ్బులు ఇస్తేనే వారసులకు పట్టా మార్పిడి: సర్పంచుల ఆగ్రహం.

### -ఉపాధి హామీ అధికారుల కొరతతో తీవ్ర సమస్యలు.

### -అధికారులు--సర్పంచులు సమన్వయంతో పని చేస్తేనే మండల అభివృద్ధి: ప్రత్యేక అధికారి బాబు నాయక్.




దుబ్బాక ప్రజాకలం జూలై 29.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు చేరాలంటే అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని మండల ప్రత్యేక అధికారి, గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో పలువురు సర్పంచులు తహసీల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయని, లేకుంటే నిబంధనల పేరుతో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. చిన్నమాసాన్‌పల్లి సర్పంచ్ రేకుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ, తమ గ్రామానికి చెందిన ఓ రైతు ఆరు గుంటల భూమి రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా బ్యాంకు రుణం ఉందనే కారణంతో తిరస్కరించారని, అయితే డబ్బులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పినట్లు ఆరోపించారు. ఈ విషయమై తహసీల్దార్‌ను ఫోన్‌లో సంప్రదించగా, అడిగిన మొత్తానికి రెట్టింపు డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య స్పందిస్తూ, తహసీల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయనే ఫిర్యాదులు తన దృష్టికీ వచ్చాయని, విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. గతంలో చౌకధర దుకాణాలకు సరఫరా చేసిన దొడ్డు బియ్యం నిల్వ ఉండటంతో పురుగులు పట్టాయని, వాటిపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. మాజీ సర్పంచ్ సొక్కం బుచ్చమ్మ క్రీడా ప్రాంగణం పనులు పూర్తయినా ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో అధికారుల కొరతతో పనుల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరారు. మండలంలోని రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉందని, పెండింగ్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్అండ్‌బీ ఏఈఈ రాజేశ్వరి మాట్లాడుతూ సూరంపల్లి--నాచారం, మొండిచింత--బేగంపేట, చిన్నమాసాన్‌పల్లి--అనాజిపూర్, కొత్తపల్లి--గొల్లపల్లి రోడ్లకు నిధులు మంజూరయ్యాయని, టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సర్పంచులు కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక అధికారి బాబు నాయక్ సూచించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణమోహన్, వ్యవసాయ అధికారి నరేష్, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మెదక్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు

### అధ్యక్షులు నరసింహచారి,ప్రధాన కార్యదర్శి బచ్చు సంగమేశ్వర్లు గెలుపొందారు

మెదక్ జులై 29(ప్రజాకలం ప్రతినిధి) ప్రశాంతంగా ముగిసిన మెదక్ ప్రెస్ క్లబ్ ఎన్నికల పర్వం. బుధవారం మెదక్ ప్రెస్ క్లబ్ 2026-28 సంవత్సరానికి జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ప్రెస్ క్లబ్ భవనంలో జరిగిన ఎన్నికల్లో 98 మంది ఓట్లకు గాను 96 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. హోరాహోరీగా ఎన్నికలు జరుగగా అధ్యక్ష స్థానానికి శివన్నగారి నర్సింహచారి, గుట్టమీది ప్రకాష్, పోటీపడ్డారు. నర్సింహచారికి 54 ఓట్లు రాగా, ప్రకాశ్ కు 42 ఓట్లు వచ్చాయి. 12 ఓట్ల మెజార్టీతో నర్సింహచారి అధ్యక్షుడిగా గెలుపొందా రు. ప్రధాన కార్యదర్శి పదవికి బచ్చు సంగమేశ్వర్, అశోక్ పోటీ పడగా, అశోక్ కు 44 ఓట్లు, సంగమేశ్వర్ కు 52 ఓట్లు వచ్చాయి. 8 ఓట్ల మెజార్టీతో సంగమేశ్వర్ విజయం సాధించారు. గెలిచిన అధ్యక్ష, కార్యదర్శులకు ఎన్నికల కమిటీ సభ్యులు మంగ శరత్ చంద్ర గౌడ్, బోనగిరి చంద్రశేఖర్,అల్లాడి శేఖర్,పొగాకు రామకృష్ణ, మహ్మద్ యూసుఫ్ ఆలీలు ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం అధ్యక్షులు శివన్నగారి నర్సింహచారి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక సభ్యుడికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని అంతేకాకుండా జర్నలిస్టుల సంక్షేమానికి



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ప్రధాన కార్యదర్శి బచ్చు సంగమేశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ మిత్రుల సహకారంతోనే నా విజయానికి కారణమని వారన్నారు. నన్ను గెలిపించిన ప్రతి జర్నలిస్ట్ మిత్రులకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులందరూ కలిసి రాందాస్ చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## మన శత్రువు ఓటు కూడ మిస్ కూడదు...

### ఆ ఓటు కూడ నమోదు చేయించాల్సిందే

### -టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.

### సంగారెడ్డి పట్టణం లో జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యం లో కాంగ్రెస్ బిఎల్ఏ లతో సమీక్ష సమావేశం

### ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఏ లు బాగా పనిచేస్తున్నారని అన్నారు .



సంగారెడ్డి ప్రతినిధి జులై 29( ప్రజా కలం):

మన శత్రువు అయినా సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటు నమోదు చేయించాల్సిందేనన్నారు. టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోవద్దని,ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ పథకాలు అందవ న్నారు. ఓట్ల కోసం, రాజకీయాల కోసం కాకుండా ప్రజలను కాపాడటానికి సర్ ప్రక్రియకు తోడ్పడాలని రాహుల్ గాంధీ అన్నారని గుర్తు చేశారు. నెల రోజుల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు చాలా కష్ట పడుతున్నారని,సర్ పై 5 సమావేశాలు పెడితే ప్రతి ఒక్క బిఎల్ఏ వచ్చారని అభినందించారు. చివరిగా ఆగస్ట్ 2న మరో సమావేశం ఉంటుందని తెలిపారు. రాష్టంలో మన ప్రభుత్వం ఉందని నెల రోజుల నుంచి ఎఐసిసి ఇంచార్జి మీనాక్షి, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సర్ పై జూమ్ సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఏ ఒక్క ఓటు మిస్ కావద్దని,బీజేపీ కుట్రలు ఎటు నుంచి ఎటు పోతాయోతెలియదన్నారు. ఎన్నికల సంఘం మోడీ ప్రభుత్వ నేతృత్వంలో పని చేస్తున్నదని ఆరోపించారు. బోనాల పండుగ ఉందని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

ఓటు హక్కు పోతే మళ్ళీ రాదని,మనకి ఓట్లు వేస్తారా లేదా అని ఆలోచన చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, నియోజవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్ వివిధ మండలాల పార్టీ ప్రెసిడెంట్ లు, బ్లాక్ ప్రెసిడెంట్ లు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రామేశ్వరంపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో నేడు 16 మంది విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి: 29 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా రామేశ్వరంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో కొత్తగా చేరిన 16 మంది విద్యార్థినులకు గురువారం (జూలై 30) సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన, ఆంగ్ల ఉపాధ్యాయులు నీలం




శ్రీనివాస్ సమన్వయంతో, సికింద్రాబాద్ ట్విన్ ఏరియా రౌండ్ టేబుల్ స్టార్ట్--148 సేవా సంస్థ సహకారంతో నిర్వహించబడుతోంది. గత విద్యా సంవత్సరంలో సికింద్రాబాద్ లేడీస్ సర్కిల్--17 మరియు టిబ్రేవాలా ఎలక్ట్రానిక్స్ సంస్థల సహకారంతో 44 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందజేయగా,ఈ విద్యా సంవత్సరంలో మరో 16 మంది విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు సులభంగా పాఠశాలకు చేరుకుని విద్యను కొనసాగించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆంగ్ల ఉపాధ్యాయులు నీలం శ్రీనివాస్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. సేవా సంస్థల సహకారంతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, మండల విద్యాధికారి అంజయ్య, గ్రామ సర్పంచ్ రజిత కుమార్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నారు.

## వర్షపు నీటి ని నిల్వ చేసుకోవాలి

### - జలసిరి వర్ష బాగా పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

### సరస్వతి గూడా గ్రామ సర్పంచ్ కంబాల పల్లి గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి

మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

జలసిరి వర్ష బాగా పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సరస్వతి గూడా గ్రామ సర్పంచ్ కంబాల పల్లి గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి,వీబి



జీ రామ్ జీ ఉపాధి హామీ పథకం మండల్ టెక్నీకల్ అసిస్టెంట్ రవి కుమార్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం సరస్వతి గూడా గ్రామంలో సర్పంచ్ కంబాల పల్లి గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి వీబి జీ రామ్ జీ ఉపాధి హామీ పథకం మండల్ టెక్నీకల్ అసిస్టెంట్ రవి కుమార్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఎల్ నీనో ప్రభావం -జలసిరి వర్ష బాగా పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇంకుడు గుంతలు పంట కుంటలు ఊట కుంట బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు మొదలైనటువంటి కార్యక్రమాలు ద్వారా వర్షపు నీటి ని నిల్వ చేసుకోవాలని తద్వారా భావితరాలకు నీటిని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ మహిళా సంఘం అధ్యకృష్యురాలు అనురాధ, ఉప సర్పంచ్ బుసరామోని భాస్కర్, మహిళా సంఘము విఓఏ బుసరామోని కావ్య, నవ్య, బి. లక్ష్మి బుసరామోని మల్లేష్, ,బుసరామోని యాదగిరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్లైట్ ప్రాజెక్ట్ సంస్థ సహకారంతో పిల్లలకు కెరియర్ కౌన్సిలింగ్

### -ముఖ్యఅతిగా డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్

మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 5 నందు కమ్యూనిటీ హాల్ లో ఐడి ఎట్ యాక్షన్ సంస్థ



ఆధ్వర్యంలోని ఎన్లైట్ ప్రాజెక్ట్ సంస్థ సహకారంతో పిల్లలకు కెరియర్ కౌన్సిలింగ్ గైడెన్సీ జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞానేశ్వరి పాల్గొని చదువు ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో ఐడీ ఎట్ యాక్షన్ సంస్థ 35 మంది ఆడ పిల్లలకు ఎడ్యుకేషన్ మెటీరియల్ సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ జంగా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నహీం భాయ్,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అశ్విని , కమ్యూనిటీ ఆర్గనైజర్ నాగమణి , శ్యామల విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్టపై ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

## ప్రధాన అర్చకులను సన్మానించిన ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్

పటాన్ చేరు జూలై 29 (ప్రజా కలం) ప్రతినిధి

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో బుధవారం ప్రత్యేక



పూజలు,గురుపూజలు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రుల తర్వాత గురువులకే అత్యున్నత స్థానం ఉందని పేర్కొన్నారు. గురువును దైవ స్వరూపంగా భావించి పూజించడం హైందవ సంప్రదాయమని,గురువులు చూపిన సన్మార్గంలో నడుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు కలిసి ప్రధాన అర్చకులు శ్రీ రాధాకృష్ణ ని శాలువాతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు పొందారు.

అనంతరం ప్రహ్లాద్ ఆధ్వర్యంలో గురుపూజ నిర్వహించి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ప్రత్యేక ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు,అర్చకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

గురుపౌర్ణమి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని గురువుల ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు అలుపెరగని ఉద్యమ నాయకుడు మారుతి సాగర్

## - జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా. - వేములవాడ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు.

వేములవాడ, జూలై 29 ( ప్రజా కలం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ల సాధన, సంక్షేమ పథకాల అమలు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తూ జర్నలిస్టు సమాజానికి అండగా నిలుస్తున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--హెచ్-143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలను బుధవారం వేములవాడ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, జర్నలిస్టులు కేక్ కట్ చేసి మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం



పోరాడుతున్న నాయకుడు మారుతి సాగర్ అని కొనియాడారు. పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, అక్రిడిటేషన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం వంటి ప్రతి అంశంలో ఆయన ముందుండి నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల గొంతుకగా నిలిచిన మారుతి సాగర్, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కూడా మీడియా ప్రతినిధుల గౌరవం, హక్కులు, సంక్షేమం కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి పాత్రికేయుడికి న్యాయం జరిగేలా ఉద్యమాలను నిర్మాణాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న నాయకత్వం ఆయనదేనని కొనియాడారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘానికి బలమని, ఆ ఐక్యతను మరింత పటిష్ఠం చేస్తూ టీయూడబ్ల్యూజే--హెచ్-143ను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంలో మారుతి సాగర్ విశిష్ట పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలు భావితరాల జర్నలిస్టులకు స్ఫూర్తిదాయక మని, ఇదే స్ఫూర్తితో మరింత కాలం పాత్రికేయుల హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. జిల్లా కమిటీ సభ్యులు, వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు మారుతి సాగర్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, జర్నలిస్టు సమాజానికి మరిన్ని సేవలు అందించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ రసూల్, ఉపాధ్యక్షుడు సీహెచ్ దేవరాజ్, పంపరి నాగరాజు, ఫహద్, దెబ్బేటి ప్రవీణ్, రాపెల్లి గంగాధర్, సంటి రాజేందర్, షబ్బీర్, బండి రజని, ఆసీమ్, లక్ష్మీనారాయణ, రాము తదితరులు పాల్గొని మారుతి సాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాను విద్యలో అగ్రగామిగా నిలపాలి

## - కలెక్టర్ గరిమ అగ్రవాల్.
## - పీజీఐ సూచీలపై విద్యాశాఖ అధికారులతో సమీక్ష.
## -నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి.
## - ప్రతి 15 రోజులకు హెచ్‌ఎంలు, ఎంఈఓలతో సమీక్షించాలని ఆదేశం.





రాజన్న సిరిసిల్ల, జూలై 29 ( ప్రజా కలం ప్రతినిధి): విద్యారంగంలో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోనే అత్యుత్తమ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పీజీఐ (పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్)తో పాటు విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా విద్యాధికారి మొండయ్యతో కలిసి పీజీఐ పురోగతి, పాఠశాలల పనితీరు, మౌలిక వసతులు, విద్యా నాణ్యతపై సమీక్షించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండలాల వారీగా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో సమావేశాలు నిర్వహించి పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేసి జిల్లాను విద్యారంగంలో అత్యుత్తమ స్థానంలో నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, కోఆర్డినేటర్లు సతీష్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి

## - లేనిపక్షంలో ఓటరు జాబితా నుండి పేర్లు తొలగించే అవకాశం
## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, జూలై 29,(ప్రజా కలం)

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )--2026 కార్యక్రమం ఆగస్టు 3, 2026తో ముగియనున్న నేపథ్యంలో, ఇప్పటివరకు తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ లకు సమర్పించని ఓటర్లు వెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్ పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం ఓటరు జాబితాను ఖచ్చితమైనది, పారదర్శకమైనది, తాజా వివరాలతో రూపొందించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన





అత్యంత ముఖ్యమైన ప్రక్రియ అని ఆయన తెలిపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను ధృవీకరించుకొని, ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి గడువులోగా బీఎల్‌వోకు అందజేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించని వారి పేర్లు ఓటరు జాబితా నుండి తొలగించబడే అవకాశం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. అందువల్ల చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే ఫారాలను పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నందున ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. అవసరమైన పత్రాలను జతచేసి ఫారాలను సకాలంలో సమర్పించడం ద్వారా మాత్రమే ఓటరు వివరాలు జాబితాలో సక్రమంగా నమోదు అవుతాయని తెలిపారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, ఉద్యోగులు, విద్యార్థులు, అద్దె ఇళ్లలో నివసించే వారు, చిరునామా మార్చుకున్న వారు సహా ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గడువు ముగిసేలోపు ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ తమ ప్రజాస్వామ్య హక్కును పరిరక్షించుకునేందుకు ఆగస్టు 3 చివరి గడువుకు ముందే ఎన్యూమరేషన్ ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగా అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: విసిహెచ్ గ్రూప్

పటాన్ చేరు,జూలై 29(ప్రజా కలం) ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విసిహెచ్ (ఎజిఎ) గ్రూప్ సభ్యులు పిలుపునిచ్చారు విసిహెచ్



గ్రూప్ ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ పరిధిలోని స్మశానవాటికలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ,చెట్లు మానవ జీవనానికి ప్రాణాధారమని,పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో వాటి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నాటిన ప్రతి మొక్కను పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దినప్పుడే మొక్కలు నాటడం వెనుక ఉన్న అసలు లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే పచ్చదనాన్ని పెంపొందించడమే శాశ్వత పరిష్కారమని తెలిపారు. చెట్లు ప్రాణవాయువును అందించడమే కాకుండా వర్షపాతాన్ని పెంచడం,భూగర్భ జలాలను సంరక్షించడం, ఉష్ణోగ్రతలను నియంత్రించడం, ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం వంటి ప్రత్యేక సందర్భాల్లో కనీసం ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంజీవ్ మీ సేవ,సంజీవ్ రెడ్డి, రామకృష్ణ, పవన్, రాజు, వీర్, వికాఫ్‌తో పాటు విసిహెచ్ గ్రూప్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు

## -ఎస్ఐఆర్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
## -స్థానికంగా ఓటరు నమోదు చేసుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇతర రాష్ట్రాల ప్రజలకు పిలుపు



పటాన్ చేరు జూలై 29 (ప్రజా కలం )ప్రతినిధి మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఇతర రాష్ట్రాల ప్రజలు స్థానికంగానే ఓటరుగా నమోదు చేసుకుని నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రాజస్థాన్, గుజరాత్, శ్రీకాకుళం, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రజలతో పాటు వివిధ రంగాల వ్యాపారవేత్తల కోసం ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం 25 సంవత్సరాల తర్వాత ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టిం దని తెలిపారు ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలు స్థానికంగా నివసిస్తూ జీవనం కొనసాగిస్తున్నందున, వారందరూ తమ ఓటరు నమోదును స్థానికంగానే పూర్తి చేసుకోవాలని కోరారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరినీ సొంత కుటుంబ సభ్యుల్లా భావించి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియడానికి మరో ఐదు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, విజయ్ కుమార్, బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, దామోదర్ రెడ్డి, తేజ, రాజు, రామ్మోహన్‌తో పాటు వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు

# ఆగస్టు 10న పటాన్చెరులో ఘనంగా బోనాల పండుగ

## -అన్ని దేవాలయాల వద్ద పూర్తి స్థాయి ఏర్పాట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చేరు జూలై 29 (ప్రజా కలం )ప్రతినిధి

పటాన్చెరు పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించే బోనాల పండుగను ఆగస్టు 10వ తేదీ (సోమవారం) ఘనంగా నిర్వహించాలని పట్టణ ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు బుధవారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన బోనాల పండుగ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,బోనాల పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని దేవాలయాల వద్ద పూర్తి స్థాయి సౌకర్యాలు,ఏర్పాట్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పురోహితులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు



# అంగన్‌వాడీ పోస్టులకు భారీ స్పందన

## కొల్చారం,పాపన్నపేట మండలాల్లో 186 దరఖాస్తులు
## 102 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు హాజరు
## సీడీపీఓ వెంకటరమణమ్మ

మెదక్ జులై 29(ప్రజాకలం ప్రతినిధి) మెదక్ పట్టణంలోని సిడిపిఓ కార్యాలయంలో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ పోస్టులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించినట్లు మెదక్ సీడీపీఓ వెంకటరమణమ్మ తెలిపారు. మెదక్ ప్రాజెక్టు పరిధిలోని కొల్చారం, పాపన్నపేట మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన వెరిఫికేషన్ కు అభ్యర్థుల నుంచి మంచి స్పందన లభించింది. మొత్తం 5 పోస్టులకు 186 మంది దరఖాస్తు చేయగా, 102 మంది వెరిఫికేషన్ కు హాజరైనట్లు సీడీపీఓ తెలిపారు. కొల్చారం మండలంలోని 2 పోస్టులకు 74 మంది దరఖాస్తు చేసుకోగా,38 మంది హాజరయ్యారు. పాపన్నపేట మండలంలోని 3 పోస్టులకు 112 మంది దరఖాస్తు చేయగా,64 మంది వెరిఫికేషన్ కు హాజరయ్యారు. భర్తీ జరుగుతున్న ఖాళీల్లో కొల్చారం మండలంలోని రంగంపేట--2,కొంగోడ్ సెంటర్--2,పాపన్నపేట మండలంలోని కొత్తపల్లి సెంటర్--2, అర్కెల సెంటర్--2, లక్ష్మీనగర్ తండా అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని సీడీపీఓ వెంకటరమణమ్మ తెలిపారు.



# బీరంగూడలో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

## ప్రత్యేక పూజల్లో కాట సుధాశ్రీనివాస్ గౌడ్‌తో కలిసి పాల్గొన్న శశిధర్ రెడ్డి

అమీన్‌పూర్, జూలై 29 (ప్రజా కలం) ప్రతినిధి

పవిత్ర గురుపౌర్ణమి సందర్భంగా అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లో సాయి కాలనీ, ఎన్ఆర్ఐ కాలనీ, గోశాలలోని సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమాలకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ మరియు అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, కాలనీవాసులు వారికి ఘన స్వాగతం పలికారు. వేదమంత్రాల నడుమ సాయిబాబాకు అభిషేకం, ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించి ప్రజలందరిపై బాబా ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ డైరెక్టర్లు రమేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, కుమ్మరి మహేష్, చంద్రశేఖర్,



జన్నుల శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్, బిక్షపతి, కృష్ణ, రామచంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మనోహర్, మస్తాన్ నాయుడు, రాము, మల్లారావు, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## గురుపూర్ణిమ వేళ సాయినాథుడి సన్నిధిలో ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ, జూలై 29 ( ప్రజా కలం ప్రతినిధి ): గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి బుధవారం వేములవాడ పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గురువు చూపిన మార్గమే జీవితానికి వెలుగునిచ్చే దిక్సూచి అని అన్నారు. గురుపూర్ణిమ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించే పవిత్ర పర్వదినమని పేర్కొన్నారు. శ్రీ షిర్డీ సాయిబాబా ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, వేములవాడతో పాటు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కమలాకర్ రెడ్డి, విజయ్ యాదవ్, భగవాన్, ఆలయ ట్రస్టు నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలో నిరుపేదల జీవన పోరాటం..!

### -తడిసిముద్దవుతున్నా.. కూరగాయల అమ్మకాలే ఆధారం. -వేములవాడలో రైతుల జీవన సంగ్రామం.

వేములవాడ, జూలై 29( ప్రజా కలం ప్రతినిధి)ఆకాశం తెరుచుకుని వాన కురుస్తున్నా...గాలివాన ఉధృతంగా వీచినా..కుటుంబ పోషణే లక్ష్యంగా రైతులు తమ



జీవన పోరాటాన్ని ఆపడం లేదు.మంగళవారం వేములవాడ పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రెండో బైపాస్ రహదారి పక్కన కూరగాయల రైతులు తమ ఉత్పత్తులను విక్రయిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.పొలాల్లో చెమటోడ్చి పండించిన కూరగాయలను మార్కెట్‌కు తీసుకొచ్చిన రైతులకు వర్షం తీవ్ర ఇబ్బందిగా మారినా,ఇంటి అవసరాలు,పిల్లల చదువులు,నిత్యావసర ఖర్చుల కోసం అమ్మకాలు ఆపే పరిస్థితి లేదని వారు చెబుతున్నారు.వర్షంలోనే తడుస్తూ కూరగాయలను కాపాడుకుంటూ కొనుగోలుదారుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.వర్షం కారణంగా కొనుగోలుదారుల సంఖ్య తగ్గడంతో అమ్మకాలు మందగించినా తిరిగి ఇంటికి తీసుకెళితే కూరగాయలు పాడైపోయే ప్రమాదం ఉండటంతో రైతులు అక్కడికక్కడే విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారు.వానలో తడిసిన చేతులతోనే వ్యాపారం కొనసాగిస్తూ జీవనోపాధి కోసం చేస్తున్న వారి పోరాటం ప్రతి ఒక్కరినీ కదిలిస్తోంది.స్థానిక ప్రజలు రైతుల శ్రమకు తగిన గౌరవం ఇవ్వాలని స్థానికంగా పండించిన తాజా కూరగాయలను కొనుగోలు చేసి వారికి అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు.ప్రకృతి ప్రతికూలించినా వెనక్కి తగ్గని రైతుల ఆత్మస్థైర్యం,కష్టపడే తత్వం నిజమైన అన్నదాత గొప్పతనానికి ఈ సంఘటన నిదర్శనంగా నిలుస్తోంది.

## స్వర్గీయ పరిమి వెంకయ్య దశదినకర్మ కార్యక్రమం లో పాల్గొన్న వేలేకరులు

కూకట్ పల్లి, జులై 29, ప్రజా కలం ప్రతినిధి:

ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ మూడులో నివాసముంటున్న పీ వి శ్రీ రమణ తండ్రి స్వర్గీయ పరిమి వెంకయ్య దశదినకర్మ కార్యక్రమం బుధవారం రోజు కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. స్వర్గీయ పరిమి వెంకయ్య చిత్రపటానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహేందర్ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి, కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కూకట్ పల్లి జనరల్ సెక్రటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున, ఈసీ మెంబర్ అనిల్ కిషోర్, శివ, రామకృష్ణ, బి శ్రీధర్, జి శ్రీధర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యపై రాజకీయాలు వద్దు.. 'మన ఊరు-మన బడి' బిల్లులు వెంటనే విడుదల చేయాలి: ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

### ప్రభుత్వ స్కూళ్లకు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఊతం.. రూ. 2 లక్షల విలువైన బెంచీల పంపిణీ ముచ్కూర్, భీంగల్ ప్రభుత్వ పాఠశాలలకు 55 డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేసిన ఎమ్మెల్యే

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జులై 29:

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం విద్యార్థుల భవిష్యత్తు, విద్యాభివృద్ధికి సంబంధించిన అంశాల్లో రాజకీయాలు చేయడం సరికాదని,ప్రభుత్వాలు మారినా గత ప్రభుత్వాలు చేపట్టిన మంచి కార్యక్రమాలను కొనసాగించడం ప్రస్తుత ప్రభుత్వ బాధ్యత అని బాల్కొండ ఎమ్మెల్యే,మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం భీంగల్ మండలంలోని ముచ్కూర్,భీంగల్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం దాత దాదా దయానంద రెడ్డి అందించిన సుమారు రూ.2 లక్షల విలువైన 55 డ్యూయల్ డెస్క్ బెంచీలను ఎమ్మెల్యే స్థానిక నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు.ఇందులో ముచ్కూర్ పాఠశాలకు 25, భీంగల్ పాఠశాలకు 25 బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన 'మన ఊరు,మనబడి' కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు.కాంట్రాక్టర్లు సొంత నిధులతో నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికీ, సుమారు రూ.30 లక్షల బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. ఈ సమస్యను ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో మాజీ మంత్రి హరీశ్ రావుతో కలిసి ప్రస్తావించినట్లు తెలిపారు.రానున్న అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని బలంగా లేవనెత్తుతానని స్పష్టం చేశారు.స్థానిక అధికార పార్టీ నాయకులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి పెండింగ్ బిల్లులు విడుదలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. గురుపౌర్ణమి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. గురువుల ఆశీస్సులతోనే జ్ఞానం,వ్యక్తిత్వ వికాసం, సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివి కష్టపడి వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్న దాదా దయానంద రెడ్డి నేటి విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు.ప్రతి సంవత్సరం తన ఆదాయంలో 5 నుంచి 10 శాతం వరకు విద్యా,సేవా కార్యక్రమాలకు కేటాయిస్తూ పాఠశాలలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కూడా ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో తమ గ్రామాలు,పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.ఇటీవల ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు నేలపై కూర్చొని చదువుతున్న పరిస్థితిని చూసి దయానంద రెడ్డి సహకారంతో 40 డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించామని, పాఠశాలలకు సైన్స్ కిట్లు కూడా సమకూర్చినట్లు తెలిపారు.ముచ్కూర్ పాఠశాలకు సైన్స్ కిట్ అవసరమని ఉపాధ్యాయులు కోరడంతో దాతతో మాట్లాడి అందించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన రాజకీయ లక్ష్యమని,పేద విద్యార్థులకు అండగా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సమాజ సేవలో దాతలు మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సయ్య,మాజీ జెడ్పీటీసీ రవి,మాజీ ఎంపీపీ మహేష్,కౌన్సిలర్ నీలం రవి,భగత్ నర్సయ్య, మల్లెల ప్రసాద్,ముచ్కూర్ గ్రామ సర్పంచ్,మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పార్టీ నాయకులు,విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సైబరాబాద్ సీపీ



శేర్లింగంపల్లి ప్రజా కలం న్యూస్ ప్రతినిధి: జులై 29 సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, ట్రాఫిక్ నిర్వహణ విధానం, పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించారు.

స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సీపీ, ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్ నిర్వహణ చేపట్టి, వాహనదారులు మరియు పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అలాగే స్టేషన్‌లలో మౌలిక వసతులను సక్రమంగా నిర్వహిస్తూ, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, సిబ్బంది సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సీపీ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (TTI)ను కూడా సందర్శించిన సీపీ, ట్రాఫిక్ సిబ్బందికి అందిస్తున్న శిక్షణ విధానాన్ని సమీక్షించారు. విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యం, మర్యాదపూర్వక ప్రవర్తన, ప్రజా సేవా దృక్పథానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా వాహనదారులు, ప్రజలతో మర్యాదగా, సంయమనంతో వ్యవహరించాలని, చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తూనే ప్రజల గౌరవాన్ని కాపాడే విధంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి చర్యలో వృత్తిపరమైన నడవడి, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని తెలిపారు.

ఈ సందర్భంగా సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్, ట్రాఫిక్--I డీసీపీ రవికుమార్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత,మండలంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు-- బొమ్మలరామారం ఎస్.ఐ బుగ్గ శ్రీశైలం

బొమ్మలరామారం,జులై 29 (ప్రజా కలం)

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు బొమ్మలరామారం పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్.ఐ బుగ్గ శ్రీశైలం విస్తృతంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు బుధవారం రోజున మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై బుగ్గ శ్రీశైలం వాహనదారులు,విద్యార్థులు మరియు ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి రోడ్డు భద్రతా నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని, అతివేగంగా వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని,మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు.అదే విధంగా ట్రాఫిక్ సిగ్నళ్లను తప్పనిసరిగా పాటించాలని,చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇతర వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని,పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.ముఖ్య



కూడళ్ల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## ఆహ్వానిత కార్యవర్గ సభ్యులుగా చీర గణేష్

బొమ్మలరామారం, జులై 29: (ప్రజా కలం)

యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రత్యక్ష ఆహ్వానిత కార్యవర్గ సభ్యులుగా మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన చీర గణేష్ ను నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా చీర గణేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను జిల్లాలోని ప్రతి గ్రామానికి తెలిపే విధంగా కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వినోద్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నరేష్,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ రంగా రామ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు జగ్గర్ల ఆనంద్ గౌడ్,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్,మండల నాయకులు పర్రె శ్రీకాంత్, గణేష్ యాదవ్, భూపాల్, శివ గణేష్ ఎల్లబోయిన భాస్కర్,ప్రవీణ్, బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత

వలిగొండ జూలై 29 ప్రజాకలం:మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలకు గురు పౌర్ణమి సందర్భంగా బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ పాఠశాలకు సౌండ్ బాక్స్ సెట్ ను బహుమతిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు



అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లా సుదర్శన్,బీజేపీ సీనియర్ నాయకులు బంధారపు లింగస్వామి,రాచకొండ కిష్టయ్య,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మైసోళ్ల రామనర్సు,బచ్చు శ్రీనివాస్, కనతల అశోక్ రెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంగదరి దయాకర్,బుంగమట్ల మహేష్,రేగు శ్రీధర్,ఎదురుగట్ల వెంకటేష్,ఎర్రబోలు జంగయ్య, ఎల్లంకి మురళి,తదితర నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యాద్రి ఆలయ చైర్మన్ గా తుమ్మల శ్రీనివాస్ ప్రమాణస్వీకారం

వలిగొండ జూలై 29 ప్రజాకలం:మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వెంకటపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ గా తుమ్మల శ్రీనివాస్ బుధవారం



రోజున ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చైర్మన్,ధర్మకర్త లందరూ కూడా నియమ నిష్టలతో స్వామి వారి కృపతో ఆలయ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేయాలన్నారు. అదే విధంగా చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ తన నాన్న తుమ్మల నరసయ్య మీద ఉన్న అభిమానంతో తనకు పదవిని కట్టబెట్టినందుకు అంకిత భావంతో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తపల్లి వెంకటయ్య,ఆలయ ధర్మకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన రాజేంద్రనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరాం మోహన్

మహేశ్వరం, జూలై 29, ( ప్రజా కలం )

మహేశ్వరం మండలం తుమ్మలూర్ గ్రామంలో ఉన్న 33కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన పవర్ ట్రాన్స్ఫార్మర్ ని రాజేంద్రనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరాం మోహన్ ప్రారంభించారు. సర్కిల్ లో ఎక్కడ కూడ లో వోల్టేజ్ సమస్యలు లేకుండా, నిరంతర మైన సరఫరా కి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డి ఈ గోపాల కృష్ణ, ఎంఆర్టి డి ఈ భాస్కర్, కన్స్ట్రక్షన్ డిఈ గణేష్ శ్యామ్, ఏ డి ఈ లు శంకర్, స్వాతి, శ్రీనివాస్, రామలింగారెడ్డి, మహేశ్వరం ఏఈ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు

నిజాంపేట్, జూలై 29 ప్రజా కలం:

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ సాయి కృష్ణ బృందావనం అపార్ట్‌మెంట్‌లో శ్రీ వ్యాస గురుపూర్ణిమ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. పవిత్ర గురుపూర్ణిమను పురస్కరించుకుని అపార్ట్మెంట్లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో రోజంతా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే సాయిబాబా మూలవిరాట్‌కు ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. రాత్రి శ్రీ గురు చరిత్ర అఖండ పారాయణాన్ని చేపట్టారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో మహా మంగళహారతి ఇచ్చి, విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, ప్రగతి నగర్ నాయకులు భాస్కరాచారి, బోట్ల తిరుపతి, తుమ్మేటి శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్, మెరుగు రమేష్, హరీష్, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి అపార్ట్‌మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# చైత్యభూమిని దర్శించిన తెలంగాణ క్రైస్తవ బిడ్డలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 29:

మానవ హక్కుల నేర నిరోధక సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు పర్లపల్లి ఏలీయా, సభ్యులైన బొడ్డెల్లి లక్ష్మన్, చిర్ర రమేశ్, చిర్రదాస్ (నాచుపల్లి మండలం, కొడిమ్యాల్ జిల్లా) తెలంగాణ గడ్డ నుంచి ముంబైకి వచ్చి బాబాసాహెబ్ అంబేద్కర్ సమాధిఐన "చైత్యభూమి"ని సందర్శించారు. ఇటివల నగరంలో దివంగత పాస్టర్ మూగ అనంతరావు (వర్షకొండ) గారి అంతక్రియలు పూర్తి చేసుకొన్న అనంతరం గురువారం దాదర్లోని చైత్యభూమికి వెళ్లి భీంరావు అంబేద్కర్ కు ఘనంగా నివాళి అర్పించారు. ముంబై మహానగరం అంటేనే బాబాసాహెబ్ గారి మహోన్నతమైన స్పూర్తినిచే ఇల్లు రాజగృహం, చైత్యభూమి, మాత రమాయి సమాధి "త్యాగభుమి" ఇలాంటివి జ్ఞాపకం వస్తాయని ఏలీయా అన్నారు. బాబాసాహెబ్ రాసిన భారత రాజ్యాంగం వల్లనే దేశంలోని ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, క్రైస్తవులు తమ ధర్మం/ మతం ప్రచారం ప్రసారం చేసుకునే అమూల్యమైన హక్కును ప్రసాదించి, దేశాన్ని నిజమైన సెక్యులర్ దేశంగా తీర్చిదిద్దిన ఘనత ఉందన్నారు. అందుకే ప్రతి క్రైస్తవ వ్యక్తి రాజ్యాంగాన్ని అధ్యయనం చేయాలని, తమ ఏపీ తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ ప్రజలు పూలే అంబేద్కరిజాన్ని సొంతం చేసుకోవాలని చైత్యభూమి సాక్షిగా మైనార్టీలకు ఏలియా పిలుపునిచ్చారు. వీరికి స్థానిక పాస్టర్ అబ్బా ప్రభుదాస్ (మచ్చర్ల) సంఘీభావం తెల్పారు.



# అక్లూర్ పంచాయతీలో 'జలసిరి' ప్రత్యేక గ్రామసభ: ఇంటింటికీ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి -- సర్పంచ్ జిన్నా జనార్ధన్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 29:

వేల్పూర్ మండల పరిధిలోని అక్లూర్ గ్రామంలో 'జలసిరి' పథకంలో భాగంగా బుధవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జిన్నా జనార్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో భూగర్భ జలాల పెంపకం, నీటి పొదుపుపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనం సమీపంలో నిర్మించబోయే ఇంకుడు గుంతల కోసం అధికారులు మార్కింగ్ (స్థల పరిశీలన గుర్తులు) వేశారు. ఈ సభలో సర్పంచ్ జిన్నా జనార్ధన్ మాట్లాడుతూ.. వర్షపు నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఐకేపీ మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు చొరవ తీసుకుని తమ ఇంటి పరిసరాలలో వీటిని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇవి భూగర్భ జల మట్టాన్ని పెంచడానికి ఎంతో దోహదపడతాయని ఆయన వివరించారు. ఈ ప్రత్యేక గ్రామసభలో ఉప సర్పంచ్ యెడ్మల సురేందర్, వార్డు సభ్యులు దైడి సునంద, పుర్రె సాయమ్మ, కొమిరే సురేష్ పాల్గొన్నారు. అలాగే అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి, శామాల, ఐకేపీ అధ్యక్షురాలు పుర్రె మౌనిక, వి.ఎ.ఓ పుర్రె కృష్ణవేణి, పంచాయతీ సెక్రటరీ మహేష్, కారోబార్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, ఐకేపీ సంఘాల మహిళలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సారనాథ్‌కు యూనెస్కో ప్రపంచ వారసత్వ హోదా

## బుద్ధగయలో ఘనంగా త్రిపిటక పారాయణ సంబరాలు

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) జూలై 29:

ప్రపంచ బౌద్ధుల అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రం, ఉత్తరప్రదేశ్‌లోని ప్రాచీన చారిత్రక నగరమైన సారనాథ్‌కు అంతర్జాతీయంగా అరుదైన గౌరవం దక్కింది. ఐక్యరాజ్యసమితి విద్యా, వైజ్ఞానిక,సంస్థ సారనాథ్‌ను ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చింది. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో జరిగిన యూనెస్కో 48వ వరల్డ్ హెరిటేజ్ కమిటీ సమావేశంలో ఈ అధికారిక ప్రకటన వెలువడింది. దీనితో భారతదేశం నుండి యూనెస్కో గుర్తింపు పొందిన 45వ ప్రపంచ వారసత్వ ప్రదేశంగా సారనాథ్ సరికొత్త చరిత్ర సృష్టించింది.

ఈ చారిత్రాత్మక మైలురాయిని పురస్కరించుకుని బిహార్‌లోని బుద్ధగయలో (ఉరువేల) అఖిల భారత భిక్షు సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు.

బుద్ధగయలో ఆధ్యాత్మిక వేడుకలు -- తెలంగాణ భిక్షువు ప్రాతినిధ్యంసారనాథ్‌కు దక్కిన అంతర్జాతీయ గుర్తింపును హర్షిస్తూ బుద్ధగయలో ప్రత్యేక ప్రార్థనలు, మహా సంబరాలు జరిగాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో భాగంగా తథాగత బుద్ధుడు బోధించిన పవిత్ర 'త్రిపిటకాలను' (సుత్త, వినయ, అభిదమ్మ పీఠకాలు) భిక్షువులు, ఉపాసకులు అత్యంత భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు.ఈ అంతర్జాతీయ ప్రాధాన్యత కలిగిన వేడుకలో తెలంగాణకు చెందిన ప్రముఖ బౌద్ధ భిక్షువు బంతే సత్యబోధి ప్రత్యేకంగా పాల్గొని, ధార్మిక ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా రాజస్థాన్‌కు చెందిన ఐదు కుటుంబాలు బౌద్ధ ధమ్మాన్ని అధికారికంగా అంగీకరిస్తూ దీక్ష స్వీకరించాయి.

అనంతరం వారు బౌద్ధ భిక్షువులకు అన్నదానం (సంఘదానం) సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ధర్మచక్ర ప్రవర్తన స్థలం.. సారనాథ్బుద్ధగయలో సిద్ధార్థుడిగా వైశాఖ పూర్ణిమ రోజున సంపూర్ణ జ్ఞానోదయం పొంది 'బుద్ధుడైన' తర్వాత, ఆయన తన తొలి ప్రవచనం కోసం సారనాథ్‌లోని జింకల వనానికి (మృగదావ వనం) చేరుకున్నారు. ఇక్కడే తన మొదటి ఐదుగురు శిష్యులకు బౌద్ధ ధర్మాన్ని బోధించి 'ధర్మచక్ర ప్రవర్తనాన్ని' ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 92 దేశాల్లో బౌద్ధమతం ప్రధానంగా విరాజిల్లుతుండగా, దాదాపు 150కి పైగా దేశాల నుండి నిత్యం వేలాది మంది భక్తులు ఈ పవిత్ర క్షేత్రాన్ని సందర్శిస్తూనే ఉంటారు.

యూనెస్కో పరిరక్షణలోకి ప్రధాన చారిత్రక అవశేషాలు:ప్రస్తుతం యూనెస్కో పరిరక్షణ పరిధిలోకి వచ్చిన ఈ ప్రాంతంలో ఎన్నో అద్భుతమైన బౌద్ధ కట్టడాలు, వాటి అవశేషాలు ఉన్నాయి:
ధమేక్ స్థూపం: బుద్ధుడు తన మొదటి ప్రవచనం చేసిన ఖచ్చితమైన పవిత్ర స్థలం. చౌఖండి స్థూపం: జ్ఞానోదయం తర్వాత బుద్ధుడు తన ఐదుగురు శిష్యులను కలిసిన చోటు.
అశోక స్థూపం/స్తంభం: చక్రవర్తి అశోకుడు ఇక్కడ ప్రతిష్ఠించిన స్తంభంపై గల 'నాలుగు సింహాల చిహ్నవే' ప్రస్తుతం మన భారతదేశ అధికారిక జాతీయ చిహ్నం కాగా, దానిలోని చక్రం మన జాతీయ జెండాలో చోటు సంపాదించుకుంది.
పురాతన బౌద్ధ విహారాలు: శతాబ్దాల నాటి భిక్షువుల నివాసాలు, ప్రార్థనా మందిరాల చారిత్రక అవశేషాలు ఇక్కడ కొలువై ఉన్నాయి. ఈ అంతర్జాతీయ గుర్తింపు పట్ల దేశవ్యాప్తంగా బౌద్ధ ధార్మిక సంస్థలు, చరిత్రకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# విపత్తుల సమయాలలో సమర్ధవంతంగా సేవలు అందించాలి

## -అదనపు కలెక్టర్ భుజంగరావు

## -'ఆపద మిత్ర' వాలంటీర్లకు కిట్లు పంపిణీ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 29 :

విపత్తులు సంభవించిన సమయాల్లో ఆపద మిత్ర వాలంటీర్లు తక్షణమే స్పందిస్తూ సహాయక చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఆపద మిత్ర వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేశారు. విపత్తుల సమయాలలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపకరించే 14 రకాల వస్తువులతో కూడిన ఈ కిట్




ను ఎలా ఉపయోగించాలి అనే విషయాల గురించి ఎస్ డీ ఆర్ ఎఫ్ అధికారులు తెలియజేశారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి, అత్యవసర సమయాలలో ప్రాథమిక చికిత్స పద్ధతులు, సీ.పీ.ఆర్ చేసే విధానం, తదితర అంశాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ భుజంగరావు మాట్లాడుతూ, విపత్తులను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తు సన్నద్ధతతో ప్రాణ, ఆస్తి నష్టాల్ని చాలా వరకు నివారించవచ్చని అన్నారు. ఈ దిశగా క్షేత్రస్థాయిలో ఉండే ఆపద మిత్ర వాలంటీర్లు విపత్తుల సమయాలలో సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఇప్పటికే వాలంటీర్లకు ప్రకృతి వైపరీత్యాల సమయాలలో ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై నిపుణుల ద్వారా శిక్షణ అందించామని గుర్తు చేశారు. నేర్చుకున్న అంశాలను విస్మరించకుండా ఆపద సమయాలలో ప్రజలకు సహాయకారులుగా నిలవాలని ఉద్బోధించారు. అదే సమయంలో స్వీయ రక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు.

జిల్లా రెవెన్యూ అధికారి గీత మాట్లాడుతూ, ఆపద సమయాలలో ప్రజలకు సహాయపడే అవకాశం లభించడాన్ని అదృష్టంగా భావించాలని అన్నారు. ఆపద మిత్ర నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సాయన్న మాట్లాడుతూ, ఆపద మిత్ర వాలంటీర్లకు ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు గుర్తింపు కార్డులు, ఉపకరణాలతో కూడిన కిట్లు అందజేసిందని, బీమా సదుపాయం వర్తింపజేస్తుందని గుర్తు చేశారు. ఈ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, అగ్నిమాపక శాఖ, 7వ పోలీసు బెటాలియన్ అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.



# ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యం

## - నిజామాబాద్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలు నిర్వహించిన కమిషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్

## - బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి: పోలీసులకు నిజామాబాద్ సీపీ ఆదేశం

నిజామాబాద్, జులై 29: (ప్రజా కలం ప్రతినిధి)

నిజామాబాద్ ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్ ఆదేశించారు. కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ నిర్వహించాలని సూచించారు.

బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కమిషనర్ వార్షిక తనిఖీలు నిర్వహించారు. స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు పోలీసు అధికారులు, సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా,ఆయన వందనాన్ని స్వీకరించి అనంతరం మొక్క నాటారు.
తదుపరి స్టేషన్‌లోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్, సిబ్బందికి అందుబాటులో ఉన్న కిట్ ఆర్టికల్స్, భద్రతా పరికరాలు,ఆయుధాల నిర్వహణ,రికార్డుల సంరక్షణ తదితర అంశాలను సమీక్షించి పలు సూచనలు చేశారు. రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి ఫిర్యాదుల నమోదు విధానం,ప్రజలకు అందిస్తున్న సేవలను డిపరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి




ఫిర్యాదుదారుడిని గౌరవంతో స్వాగతించి,వారి సమస్యలను ఓర్పుగా విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. అనంతరం స్టేషన్‌లోని అన్ని రికార్డులను పరిశీలించి కేసుల నమోదు,పెండింగ్ దర్యాప్తు,బీట్ డ్యూటీ వ్యవస్థ, రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై పర్యవేక్షణ తదితర అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు.

పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌లో అమలవుతున్న 5ఎస్ విధానం అమలును సమీక్షించి ప్రజలకు నాణ్యమైన,స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం కోసం వచ్చే వారి సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.
స్టేషన్ పరిసరాల పరిశుభ్రత,రికార్డుల డిజిటల్ నిర్వహణ, సిబ్బంది హాజరు,డ్యూటీ విధానాలపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా క్రమశిక్షణతో, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.
అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించిన కమిషనర్,ప్రతి కేసుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) రూపొందించి నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సబ్ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలు,సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.
విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో మమేకమై గ్రామాల సమస్యలను గుర్తించి,సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు చేరవేయాలని సూచించారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులపై నిఘా మరింత పటిష్టం చేయాలని,ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహించాలని ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్,ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లకు దూరంగా ఉండేలా యువతలో అవగాహన కల్పించాలని, సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తెలియజేయాలని చెప్పారు.డ్రగ్స్ నియంత్రణ కోసం గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ప్రతి కేసు దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని పేర్కొన్న కమిషనర్, అధికారులు,సిబ్బంది 24 గంటలూ హెడ్‌క్వార్టర్‌లో అందుబాటులో ఉండాలని, ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు.
ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.
ఈ వార్షిక తనిఖీల్లో ఏసీపీ ప్రకాష్ యాదవ్,సీసీఆర్‌బీ ఏసీపీ గురునాయుడు, నిజామాబాద్ రూరల్ ఎస్‌హెచ్‌వో,సీఐ హెచ్. శ్రీనివాస్,ఎస్సై -1 ఎం.డి. షరీఫ్,ఎస్సై -2 ఏ.ఆనంద్ సాగర్,ఎస్సై -3 ఏ.మహేష్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బాధితునికి ఎల్ఓసి చెక్కు అందజేత ఎమ్మెల్యే కుంభం

భుదాన్ పోచంపల్లి జులై 29 (ప్రజా కలం )

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదన్ పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో 4 వార్డు కు చెందిన మధిర పరమేష్ అనారోగ్యానికి గురి కావడంతో మూడు లక్షల రూపాయలు ఎల్ వోసి చెక్కును బాధితులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఎల్ఓసి కు సహకరించిన పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ భారత లవ కుమార్ లకు బాధితుడుప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గునిగంటి వెంకటేష్ గౌడ్, కుక్క కుమార్,పోతగాళ్ల శ్రీనివాస్,పోతగల లింగస్వామి, నల్ల ఉపేందర్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ జూలై 29 ప్రజాకలం:రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని,భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం వలిగొండ మండల కేంద్రంలో నీ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని,ఛైర్మెన్ గా ఎన్నికైన మల్లెపల్లి గ్రామానికి చెందిన గరిసే రవితో పాటు వివిధ గ్రామాలకు చెందిన డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను శాలువాతో సన్మానించి,రైతులకు అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటి వని అన్నారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పంట రుణాలు,ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి సంబందించిన అన్ని సేవలను పారదర్శకంగా అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతోందని అన్నారు.రైతులకు అవసరమైన సౌకర్యాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,సహకార సంఘాలు రైతులకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే,రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి



గ్రామంలో అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి కుంభం వెంకట పాపిరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ నాయక్,ఉప సర్పంచ్ మాధవి,మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్,పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నృత్య నాటకాలు సంస్కృతికి పట్టుకొమ్మలు

## కళారత్న నరసింహ మూర్తి

మల్కాజిగిరి,జూలై 29(ప్రజా కలం ప్రతినిధి)

రంగస్థలం పై నవరసాలను పండించే కళ నృత్య నాటక కళారూపాలు అవి మన సంస్కృతికి సంప్రదాయాలకు పట్టుకొమ్మ అని కళారత్న బి నరసింహ మూర్తి అన్నారు. మల్కాజిగిరి సఫిల్ గూడ లో లయన్స్ క్లబ్ హాల్ లో నల్లగొండ జిల్లాకు చెందిన నల్గొండవాసి సంగీత కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు డా పురుషోత్తమా చార్యులు రచించిన స్వర నృత్య కేళిక నృత్య నాటక సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమం మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన భావనలయ నృత్య



అకాడమీ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బి నరసింహ మూర్తి మాట్లాడుతూ సంగీత విద్వాంసుడి దృష్టి సాహిత్యానికి రాగం ఎలా ప్రాణం పోస్తుందో,తాళం ఎలా నడకలు నేర్పుతుందో,స్వరం ఎలా భావాన్ని పండిస్తుందో పురుషోత్తమా చార్య కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు,నృత్యానికి సంగీత స్వర మాధుర్యం చేరితే ఆ నృత్యం ఎంత రక్తి కడుతుందో దాన్ని చక్కగా వివరించారని అన్నారు. భావనలయ నృత్య అకాడమీ వ్యవస్థాపకులు డా . వట్టికోట యాదగిరా చార్యులు మాట్లాడుతూ స్వర నృత్య కేళిక అనే ద్వాదశ నృత్య నాటికల సంపుటి అందరికీ అర్థమయ్యే రీతిలో సరళతరంగా ముద్రణ రూపంలో గ్రంథం వెలువడడం అభినందనీయం అని అన్నారు,

ఆత్మీయ అతిథులుగా నృత్య గురువులు విచ్చేసిన డా సీహెచ్ మల్లికార్జున చారి ,డా కల్లూరి వెంకటేశ్వర్లు,సునీలా ప్రకాష్ ,పేరిణి నృత్య గురువు డా రంజిత్ కుమార్,డా రవళి రమేష్,మాట్లాడుతూ సాహిత్యం,కళ, సంస్కృతి, అనే ప్రవాహాలు ఒకేచోట సంగమించి నప్పుడు కాలాతీతమైన సృజన జనిస్తుందని అన్నారు, ఆ విధంగా రూపుదిద్దుకున్న గొప్ప గ్రంథమే ఈ స్వర నృత్య కేళిక అని అన్నారు,కథారచయిత డా పురుషోత్తమా చార్యులు మాట్లాడుతూ లలిత కళలు మన జీవన గమనానికి ఒక దిక్సూచి అని అన్నారు,నాటి నుండి నేటివరకు నృత్య నాటక రంగంలో ఎన్నో మార్పులు చేర్పులు వచ్చాయి,భాష ఏదైనా భావ స్ఫూర్తి ప్రదానం అన్నారు.

ఈ కార్యక్రమంలో భావనా లయ నృత్య విద్యార్థులు పలు ప్రదర్శనలు ప్రదర్శి ఆహుతులను ఆకట్టుకున్నారు, అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా నాట్య విదార్థులకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమ వ్యాఖ్యాతగా కవి రచయిత అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు వ్యవహరించారు.ప్రార్థన గీతం కె రుక్మిణి ఆలపించారు.కార్యక్రమంలో సాహితీ ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఇండ్లు టార్గెట్ చేస్తూ కరెంట్ కట్

## బిల్ ఆలస్యం అవుతే కట్ చేస్తాం

## మహేశ్వరం ఎఈ చక్రపాణి

మహేశ్వరం, జూలై 29, (ప్రజా కలం )

మహేశ్వరం మండలం రావిరాల గ్రామం లో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కరెంట్ కట్ చేసి బిల్ కాడితేనే కరెంట్ ఇస్తాం అని బ్లాక్మెయిల్ చేస్తూ దురుసుగా మాట్లాడుతున్నారని దళిత వాడకు సంబంధించిన బస్తి వాసులు వాపోతున్నారు. మహేశ్వరం మండలం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామానికి చెందిన దళితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కరెంట్ ఎందుకు కట్ చేస్తున్నారు అని బస్తి వాసులు అడిగితే మా ఎఈ కట్ చేయమన్నాడు అందుకే చేశాం అని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా బస్తి వాసులు మట్లాడతూ ఇంట్లో చిన్న పిల్లలు పెద్దవాళ్లు ఉంటారు. ఎలంటి సమాచారం ఇవ్వకుండా కేవలం దళితుల ఇండ్లని టార్గెట్ చేశారు. ఉదయం పోయిన కరెంట్ రాత్రి అయిన రావడం లేదు అని చుస్తే కరెంట్ కట్ చేసి ఉంది.సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదు అని అన్నారు.ప్రజల సమస్యలకి స్పందించని అధికారుల పైన చర్యలు తీసుకోవాలని దళితులు కోరుతున్నారు.



## సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు రూ.1.40 కోట్ల మంజూరు చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన

మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని గడ్డం ఎన్క్లేవ్ ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 కాలనీలలో బి ఆర్ ఎస్ నాయకులు రామిడి



రామిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.40 కోట్లు మంజూరు చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కాలనీ పెద్దలు మరియు కాలనీవాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల తరఫున, కాలనీవాసుల తరఫున రామిడి రామిరెడ్డి సబితా ఇంద్రారెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫేజ్-1 అధ్యక్షులు రాకేష్ రెడ్డి , ఫేజ్-2 అధ్యక్షులు నరసింహ ఫేజ్-3 అధ్యక్షులు లింగారెడ్డి , మాజీ అధ్యక్షులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, పెద్దలు అధిక సంఖ్యలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్ శ్రీ సాయి గణపతి దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జులై 29,(ప్రజా కలం)

గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్‌పూర్ పరిధిలోని సాయిబాబా నగర్ కాలనీలో గల శ్రీ సాయి గణపతి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకలకు రాజేంద్రనగర్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్పూర్ పరిధిలోని సాయిబాబా నగర్ లో శ్రీ సాయి గణపతి దేవాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందించి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ పవిత్రమైన రోజున ఆయన స్థానిక ప్రజలకు, భక్తులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, విశేష సంఖ్యలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన రాజేంద్రనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరాం మోహన్

మహేశ్వరం, జూలై 29, ( ప్రజా కలం ) :మహేశ్వరం మండలం తుమ్మలూర్ గ్రామంలో ఉన్న 33కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన పవర్ ట్రాన్స్ఫర్మర్ ని రాజేంద్రనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరాం మోహన్ ప్రారంభిం చారు. సర్కిల్ లో ఎక్కడ కూడ లో వోల్టేజ్ సమస్యలు లేకుండా, నిరంతరమైన సరఫరా కి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డి ఈ గోపాల కృష్ణ, ఎంఆర్టి డి ఈ భాస్కర్, కన్స్ట్రక్షన్ డిఈ గణేష్ శ్యామ్, ఏ డి ఈ లు శంకర్, స్వాతి, శ్రీనివాస్, రామలింగారెడ్డి, మహేశ్వరం ఏఈ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.




# ఆధ్యాత్మికత తోనే మనస్సు ప్రశాంతం

## -ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

## ప్రతీ వ్యక్తిలోనూ అంతరంగిక శక్తి దాగి ఉంటుంది- కె ఎల్ ఆర్

## గురు పౌర్ణమి సందర్భంగా అల్మాస్ గూడలో పూజలు



మహేశ్వరం , జూలై 29,(ప్రజా కలం)

సమాజం సహా ఇంట్లో ఆధ్యాత్మిక వాతావరణం ఉన్నప్పుడే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్ పేట జిహెచ్ఎంసి ప్రశాంతిహిల్స్ డివిజన్ నందిహిల్స్ కాలనీలోని శ్రీ దత్త సిద్ధాంతకర్త శ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ ఇంట్లో జరిగిన గురపౌర్ణమి వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి గారు, కంటెస్టేట్ ఎమ్మెల్యే ఏలిమేటి అమరేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు సామిడి గోపాల్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో "రహస్య తత్త్వార్థ బోధనలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం సహా ప్రతీ ఒక్కరినీ దీవించాలని అందరూ బాగుండాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు.అనంతరం మీర్ పేట, ప్రశాంతి హిల్స్ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు, కె ఎల్ ఆర్ , దేప భాస్కర్ రెడ్డిలను సన్మానించారు.

# భవిష్యత్ తరాలకు కోసం నీరు వృధా కాకుండా చేయాలి

## - "జల సిరి" గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించిన

## - మహేశ్వరం గ్రామ సర్పంచ్ శ్రీ మునగ పాటి నవీన్




మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

భవిష్యత్ తరాలకు కోసం నీరు వృధా కాకుండా చేయాలని మహేశ్వరం గ్రామ సర్పంచ్ శ్రీ మునగ పాటి నవీన్ అన్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయము మహేశ్వరం తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం నీరు వృధా కాకుండా భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశముతో గ్రామ పంచాయతీ కార్యాలయము మహేశ్వరంలో గ్రామ సర్పంచ్ మునగ పాటి నవీన్ అధ్యక్ష తన "జల సిరి" గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామ సభ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి శారదమ్మ హాజరై ఎంపీడీఓ మాట్లాడుతూ నీరు లేకపోతే జీవం లేదు. మన పెద్దలు ఒక మాట అంటారు: "నీరు ప్రాణాధారం" అని. కానీ ఈ రోజు మనం నీటిని వాడుతున్న తీరు చూస్తుంటే, రాబోయే రోజుల్లో మన పిల్లలకు తాగడానికి కూడా నీళ్లు దొరకని పరిస్థితి వస్తుందేమోనని భయం వేస్తోంది. భూగర్భ జలాలు రోజురోజుకూ పాతాళానికి పడిపోతున్నాయి. ముఖ్యమంత్రి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలసిరి' కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఇదే --- ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టడం, భూమిలోకి ఇంకేలా చేయడం, మన ఊరిని సస్యశ్యామలం చేయడమని తెలుపుతూ గ్రామములోని ప్రతి ఒక్క ఇంటి యజమాన్ని తమ గృహ పరిసరాలలో తప్పకుండ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, దానికి ప్రభుత్వము ద్వారా నగదు ప్రోత్సాహకము అందజేయడము జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామములోని ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలి. వర్షపు నీరు వృథాగా డ్రైనేజీల్లోకి పోకుండా, భూమిలోకి వెళ్లేలా చూడాలి. ఇది మన బాధ్యత. నల్లాలు వదిలేయడం, బట్టలు ఉతికేటప్పుడు, పశువులను కడిగేటప్పుడు అవసరానికి మించి నీటిని వృథా చేయడం ఆపాలి. మనం ఈ రోజు వృథా చేసే ప్రతి నీటి చుక్క, రేపు మన పిల్లల కన్నీరు అవుతుంది. రైతు సోదరులారా, కేవలం ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల వైపే కాకుండా, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వచ్చే ఆరుతడి పంటల వైపు కూడా దృష్టి పెట్టి బిందు సేద్యం స్ప్రింక్లర్ల పద్ధతులను పాటించాలన్నారు ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ జోరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, ఏపిఓ పర్మిలా ,ఏఈవో అప్సియ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శంకర్ , జంగయ్య , జిపివో లింగారెడ్డి ,శ్రీ శివగంగ ఆలయ ఛైర్మన్ అల్లే కుమార్ , నాయకులు కడమోని ప్రభాకర్, సున్నం కృష్ణ ,దుద్దు కృష్ణ , ఆవులకాడి శ్రీశైలం , బంగారిగల్ల లాజర్ , ఇందిరమ్మ కమిటీ మెంబర్ స్వర్ణగంటి సుబాష్ ,ఆవులకాడి మహేశ్ , అంగన్ వాడి టీచర్లు ,ఆషా కార్యకర్తలు, మహిళా సమాఖ్య లు ,పంచాయతీ కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

## పరిస్థితి చాలా సీరియస్, వివరాలు వెల్లడించనున్న వైద్యులు

హైదరాబాద్, జూలై 29 (ప్రజాకలం) :

గుండెపోటుతో తీవ్ర అస్వస్థతకు గురై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఆసుపత్రికి చేరుకున్న ఆమె, చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి చాలా విషమంగా (సీరియస్) ఉన్నట్లు వైద్యులు తెలిపారని వెల్లడించారు. సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పూర్తి వివరాలు, హెల్త్ బులెటిన్‌ను మరో నాలుగు గంటల్లో వైద్యులు అధికారికంగా వెల్లడించనున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వద్ద ఉన్న పెద్ది



సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను కవిత పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by KALAKONDA RAMAKRISHNA, Printed at TEJOMAI PUBLICATION, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# విద్యుత్ షాక్‌తో మహిళ మృతి.

## మరో మహిళకు తీవ్ర గాయాలు.



దుబ్బాక ప్రజాకలం జూలై 29.

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ మహిళ మృతి చెందగా, మరో మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని అనాజిపూర్ గ్రామానికి చెందిన రాచకొండ లక్ష్మి (55) వ్యవసాయ కూలీగా పనిచేస్తోంది. బుధవారం అదే గ్రామానికి చెందిన రాచకొండ యాదగిరి పొలంలో నాట్లు వేసేందుకు లక్ష్మితో పాటు పలువురు మహిళా కూలీలు వెళ్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం నుంచి తీగలు ఫెన్సింగ్‌కు తగిలి విద్యుత్ ప్రవహిస్తోంది. ఈ విషయం గమనించని లక్ష్మి ఫెన్సింగ్ వైర్లను తాకడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలింది. ఆమెతో పాటు ఉన్న మరో మహిళ పోచవ్వకు కూడా విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి కూలీలు, స్థానికులు ఇద్దరినీ గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి లక్ష్మి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గాయపడిన పోచవ్వకు చికిత్స అందిస్తున్నారు. మృతురాలి భర్త బాలమల్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ కె. మానస తెలిపారు.

# మహేశ్వరం మండలంలోనే సర్ ప్రక్రియలో 100 శాతం పూర్తి చేసిన గట్టుపల్లి

## కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సర్పంచి ఎర్ర యాదగిరి

మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)



మహేశ్వరం మండలంలోనే సర్ ప్రక్రియలో 100 శాతం గట్టుపల్లి గ్రామం పూర్తి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సర్పంచి ఎర్ర యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఎర్ర యాదగిరి మాట్లాడుతూ సర్ ప్రక్రియలో మహేశ్వరం మండలంలోనే 100% పూర్తి చేసిన గ్రామం గట్టుపల్లి అని తెలిపారు. అదేవిధంగా ఇంత తొందరగా పూర్తి చేయడంలో కృషి చేసిన బి ఎల్ ఏ లు అలాగే బి ఎల్ ఓ లు వివిధ స్థాయి అధికారులు,కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జీలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి సహకారంతోనే 100% సర్ పూర్తి చేసిన గ్రామంగా గుర్తింపు పొందింది,మా గ్రామానికి గుర్తింపు,గౌరవం తీసుకొచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

# గురుపూర్ణిమ సందర్భంగా ఆధ్యాత్మిక గురువును సన్మానించిన బీజేపీ ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:29 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)



సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలానికి చెందిన పూజ్య మాధవుని రఘువీర్ శర్మ గురువును బీజేపీ ఎండోమెంట్ సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్ గురుపూర్ణిమ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువుగారు ఇటీవల వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో స్థానం సంపాదించుకోవడం పట్ల సందీప్ కుమార్ హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.పదిగంటల పాటు నిరంతరాయంగా భజన కార్యక్రమాన్ని నిర్వహించి ఈ అరుదైన గుర్తింపు పొందడం ఆధ్యాత్మిక రంగానికి గర్వకారణమని పేర్కొన్నారు.అలాగే సిద్దిపేట జిల్లా బీజేపీ ఎండోమెంట్ సెల్ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా సేవలందిస్తున్న కాశమైన సందీప్ కుమార్‌ను పూజ్య రఘువీర్ శర్మ గురువుగారు అభినందించారు.భవిష్యత్తులో కూడా ధార్మిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు సాగాలని ఆశీర్వదిస్తూ, తమ ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

# కవులు వర్తమాన స్థితిగతులను అధ్యయనం చేస్తూ రచనలు చేయాలి.

## కొండి మల్లారెడ్డి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు.

దుబ్బాక ప్రజాకలం జూలై 29.

తెలంగాణ రచయితల వేదిక సిద్ధిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి జయంతి సభతో పాటు కవిసమ్మేళనం సిద్ధిపేటలో ఘనంగా నిర్వహించారు. మహమూద్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని పుట్టుక, జీవన పరిణామక్రమం, శాస్త్ర సాంకేతికత, ఆధ్యాత్మికత వంటి అంశాలను విభిన్న కోణాల్లో ఆవిష్కరించిన ఆధునిక మహాకావ్యం విశ్వంభర ద్వారా డా. సి. నారాయణరెడ్డి జ్ఞానపీఠ పురస్కారంతో పాటు అనేక అవార్డులను సొంతం చేసుకుని తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచవ్యాప్తంగా చాటారని అన్నారు. కవులు, రచయితలు సినారెను స్ఫూర్తిగా తీసుకుని వర్తమాన సామాజిక స్థితిగతులను అధ్యయనం చేస్తూ సాహిత్య సృజన చేయాలని సూచించారు. సినారె అనేక కావ్యాలు, నాటికలు, నవలలు, పాటలు, గేయాలు, గజల్స్ తదితర ప్రక్రియల్లో విశిష్ట రచనలు చేసి భావితరాలకు మార్గదర్శకులయ్యారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో నేటి కవులు, రచయితలు తెలుగు సాహిత్యాన్ని మరింత సుసంపన్నం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన కవిసమ్మేళనంలో పలువురు కవులు తమ కవితలను పఠించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తెరవే నాయకులు పర్కపెల్లి యాదగిరి, అశోకరాజు, స్రవంతి మహిపాల్, పిల్లి మహేందర్, పెండెం శ్రీధర్, పప్పుల రాజిరెడ్డి, కర్క మహేందర్, మిట్టపల్లి పరశురాములు, కాల్వ రాజయ్య, పెందోట వెంకటేశ్వర్లు తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.




# వర్షపు నీటిని ఒడిసిపట్టి నీటి వనరులను భవిష్యత్ తరాలకు అందిద్దాం

## కల్వకోల్ గ్రామంలో జలసిరి

## ప్రత్యేక గ్రామసభ లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



మహేశ్వరం, జూలై 29,(ప్రజా కలం)

వర్షపు నీటిని ఒడిసిపట్టి నీటి వనరులను భవిష్యత్ తరాలకు అందిద్దాం అని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ అన్నారు.జలశక్తి అభియాన్ అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక ముఖ్యమైన నీటి సంరక్షణ కార్యక్రమం. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రతి నీటి బొట్టును సంరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం మరియు నీటి వనరులను భవిష్యత్ తరాలకు కాపాడడం.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, గ్రామపంచాయతీలు, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలందరూ కలిసి నీటి సంరక్షణ కోసం చర్యలు చేపడతారు.జలశక్తి కార్యక్రమంలోని ప్రధాన అంశాలు వర్షపు నీటిని సేకరించడం (రైన్వాటర్ హార్వెస్టింగ్ ) చెరువులు, కుంటలు, కాలువల పూడిక తొలగించి పునరుద్ధరించడం, భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ప్రతి ఇంటి వద్ద నీటి వృథాను నివారించడం, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం,నీటి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రజలకు సందేశం: నీరు మన జీవితానికి మూలాధారం. ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేయాలి, వృథా చేయకూడదు. వర్షపు నీటిని సేకరించడం, నీటి వనరులను పరిరక్షించడం, పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత."జలమే జీవం ప్రతి బొట్టు అమూల్యం."""నీటిని కాపాడుదాం -- భవిష్యత్‌ను సురక్షితం చేద్దాం."""ప్రతి ఇంటా నీటి సంరక్షణ -- ప్రతి గ్రామం సుసంపన్నం."""జలశక్తి -- ప్రజల భాగస్వామ్యంతో నీటి భద్రత." ఈ సమాచారాన్ని ప్రత్యేక గ్రామసభ లేదా జలశక్తి అవగాహన కార్యక్రమం కోసం బ్యానర్, ప్రసంగం లేదా కరపత్రంగా కూడా ఉపయోగించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్, విలేజ్ సెక్రెటరీ వేణు, వార్డ్ సభ్యులు కాసాని శ్రీనివాస్ గౌడ్, తిరుమలి యాదయ్య, బొజ్జం మల్లేష్, ఎర్ర భాను, బొజ్జం మంగ, గూడెపు రాధ, గ్రామ పెద్దలు, బక్కని రవి మాదిగ, మహేందర్,శ్రీనివాస్, రమేష్, బక్కని అశోక్, రవీందర్, రాజు, చంద్రయ, రాజ్ కుమార్, ఆశ వర్కర్, బక్కని మమత, అంగన్వాడి సంతోష, గీత, గ్రామ చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి.

## బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాలను ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్‌గా పరిశీలించాలి.

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.



సంగారెడ్డి, ప్రతినిధి జూలై 29( ప్రజా కలం):

ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్‌గా క్రాస్ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. పరిశీలనలో ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని, అనంతరం కూడా తప్పిదాలు బయటపడితే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయిల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు సగటున 76.90 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్ -- 87.66 శాతం, ఆందోల్ -- 86.23 శాతం, జహీరాబాద్ -- 80.36 శాతం, సంగారెడ్డి -- 77.47 శాతం, పటాన్‌చెరు -- 62.78 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వెల్లడించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ సంగీత, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారు

-నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేసిన వారిని ఉద్యోగం నుంచి తొలగించాలి

- చేతులు తడిస్తేనే ప్రభుత్వ హాస్పిటల్ , మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు

-ప్రభుత్వ హాస్పిటల్,మెడికల్ కళాశాలలో నిబంధనలు పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి

-మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్



సంగారెడ్డి ప్రతినిధి జులై 29( ప్రజా కలం):

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కింద నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు భర్తీ చేసిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని చేతులు తడిస్తేనే ప్రభుత్వ హాస్పిటల్ , మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఇస్తున్నారని అందులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ హాస్పిటల్,మెడికల్ కళాశాలలో నిబంధనలు పాటించని ఏజెన్సీలని రద్దుచేసి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందిలి

ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూలి ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్నవారికే ఉద్యోగాలివ్వడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు రావాలంటేనే ఏజెన్సీలు,అధికారులకు చేతులు తడిస్తే తప్ప ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు అందులో పని చేస్తున్న కార్మికులను కాదని అధికారులు ఏజెన్సీలకు వత్తాస్తు పలుకుతూ వాళ్లకి అనుకూలంగా ఉన్నవారికి డబ్బులు ఇస్తేనే ఉద్యోగం ఇస్తున్నారని ఆయన అన్నారు మార్పు అంటే ఇదేనేమో అని అన్నారు ఆస్పత్రిలో కొన్నేళ్లుగా పనిచే స్తున్న కార్మికులను కాదని ఇతరులకు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలివ్వడం అన్యాయమని దుయ్యబట్టారు

ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు పేరుమీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారని అన్నారు అధికారులు ఎవరికి చెప్పకుండా కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని అన్నారు కార్మికులకు మేలు చేయాల్సిన అధికారులే ఇలా చేయడం ఏంటని అన్నారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని రా తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వ హాస్పిటల్,మెడికల్ కళాశాల అధికారులు పద్ధతి మార్చుకోవాలని ఆయన అన్న లేనిపక్షంలో భవిష్యత్తులో ఏమన్నా జరుగుతే దీనికి బాధ్యత ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాల అధికారులు వహించాల్సి వస్తుందని అన్నారు . ప్రభుత్వం స్పందించి వెంటనే నియామ కాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని లేదా పోరాటం మరింత తీవ్రతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కే,యాదగిరి కే, సదానంద నాగరాజు, మహేందర్ రెడ్డి సురేష్ మల్లేశం మహేందర్, నాగరాజు, భార్గవి తదితరులు పాల్గొన్నారులి



# గురుపూర్ణిమ సందర్భంగా గజ్వేల్‌లో ఆధ్యాత్మిక గురువులకు బీజేపీ ఎండోమెంట్ సెల్ ఘన సన్మానం

గజ్వేల్:29 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గురుపూర్ణిమ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ, సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖులను బీజేపీ గజ్వేల్ పట్టణ శాఖ, ఎండోమెంట్ సెల్ ధార్మిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాసా చార్యులు,నందబాల శర్మ,రాజశేఖర్ శర్మ,డాక్టర్ ఆకుల నరేష్ బాబు ను శాలువాలతో సత్కరించి, గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎండోమెంట్ సెల్ కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్, గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాలుగో వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నత్తి శివకుమార్, చెప్యాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, రాజేశ్వర్ చారి, వెంకటేష్, రాజారాం, దాసు తదితరులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా బీజేపీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ దేవి ప్రసాద్,కొండమీది మల్లేశం హాజరై గురువుల సేవలను కొనియాడారు. సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా గురువులు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని పేర్కొంటూ, వారికి గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటరు జాబితా సవరణలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను నిశితంగా పర్యవేక్షించాలి:

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

సిద్దిపేట:29 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ఐఆర్ ) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు)తో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనర్హుల పేర్ల తొలగింపు,




ఓటరు వివరాల సవరణను పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను బీఎల్ఓ సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను నిబంధనల ప్రకారం చేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా ఓటర్ల సంఖ్య ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా హేతుబద్ధీకరణ చేపట్టాలని తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించి వాటి వివరాలను నమోదు చేయాలని, ఎఎస్‌డీ జాబితా సిద్ధమైన అనంతరం సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియ 87.54 శాతం పూర్తయిందని తెలిపారు. షిఫ్టెడ్, మరణించిన మరియు ఇతర కారణాలతో 11.32 శాతం కేసులు గుర్తించగా, ఇంకా 1.14 శాతం ప్రక్రియ పెండింగ్‌లో ఉందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా, ఈఆర్ఓ స్థాయిలో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తున్నామని, నిర్ణీత గడువులోగా 100 శాతం ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

# కంటోన్మెంట్ వన్ టైమ్ ఎమ్మెల్యేకు కమీషన్ తప్పనిసరి- కబీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్ జూలై 29( ప్రజా కలం):

కంటోన్మెంట్ వన్ టైమ్ఎమ్మెల్యేకు ప్రతి అంశంలోనూ కమీషన్లు కావాలంటూ బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలతో పాటు కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి ప్రాంతవాసులకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు అల్వాల్‌లో వెయ్యి పడకల టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని మాజీ సీఎం కేసీఆర్ ప్రారంభించారని, అప్పట్లోనే దాదాపు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ బృందంతో కలిసి మంగళవారం అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి పనుల పురోగతిని సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి క్రిషాంక్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే ఈ ప్రతిష్టాత్మక ఆసుపత్రి నిర్మాణ ఆలస్యానికి ప్రధాన కారణమని ఆరోపించారు.

తిరుమలగిరి చెరువు పనులు తాము ప్రారంభిస్తే, స్థానిక ఎమ్మెల్యే వెళ్లగానే ఆ పనులు నిలిచిపోయాయని, తాము నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలోనూ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు.బాహుబలి సినిమాలోని మాహిష్మతి సామ్రాజ్యం లాగా నిర్మించిన అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి ఇంతవరకు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా టిమ్స్ పనులు తొంబై శాతం పూర్తయ్యాయని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. రెండు వేల ఇరవై ఎనిమిది వరకు ఈ పనులను పూర్తి చేయకూడదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారా అని నిలదీశారు. తమ ఆసుపత్రి సందర్శనపై స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేయడాన్ని క్రిషాంక్ తీవ్రంగా ఖండించారు. తాము పరిశీలిస్తున్న సమయంలోనే ఆసుపత్రి ప్రాంగణంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారని మండిపడ్డారు.

ఇది ప్రజల సొమ్ముతో నిర్మించిన ఆసుపత్రి అని, దీనిని సందర్శించడానికి ఎవరైనా రావచ్చునని స్పష్టం చేశారు. మిగిలిన కొద్దిపాటి పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వచ్చే ఎన్నికల వరకు ఉద్దేశ పూర్వకంగానే ఆసుపత్రి ప్రారంభాన్ని జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు.